## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 214 గురువారం, మార్చి 6, 2025 ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


# బీజేపీకే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ

## కాంగ్రెస్ అభ్యర్థిపై గెలిచిన అంజిరెడ్డి



కరీంనగర్: కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంది. నువ్వా..నేనా అన్నట్టుగా మూడురోజులపాటు కొనసాగిన ఉత్కంఠకు తెరపడింది. ముక్కోణపు పోరులో చివరకు బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి అత్యధిక ఓట్లతో విజయం సాధించారు. బుధవారం తెల్లవారుజాము నుంచి కౌంటింగ్ నిర్విరామంగా కొనసాగింది. ఉదయం 8.30 గంటలకల్లా.. మొదటి ప్రాధాన్యత ఓట్లకు సంబంధించిన 11 రౌండ్లు పూర్తయ్యాయి. మొత్తంవ్యాలి డ్ ఓట్లు 2,23,343 కాగా, అందులో 28,686 ఓట్లు చెల్లనివి ఉన్నాయి. అధికారులు 1,11,672 ఓట్లను గెలుపు కోటాగా నిర్ధారించారు.

**మొదటి ప్రాధాన్యతలో**

**7 రౌండ్లు బీజేపీ... 4 రౌండ్లు కాంగ్రెస్‌కు ఆధిక్యం**

మొదటి ప్రాధాన్యత ఓట్లకు సంబంధించి కౌంటింగ్ జరిగిన 11 రౌండ్‌లలో మొదటి నుంచీ బీజేపీ ఆధిక్యం కనబర్చగా, మధ్యలో 6,7,8,9 రౌండ్‌లలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి ఆధి క్యం వచ్చింది. చివరి రెండు రౌండ్‌లలో తిరిగి

(మిగతా 2వ పేజీలో)



# ఇవాళ రెండు కీలక సమావేశాలు జరిగాయి: ఢిల్లీలో చంద్రబాబు

### ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన

### అమిత్ షా, నిర్మలా సీతారామన్, గడ్కరీలతో సమావేశం

### వివిధ అంశాలపై చర్చించామన్న చంద్రబాబు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్రమంత్రులతో సమావేశాల అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇవాళ రెండు కీలక సమావేశాలు జరిగాయని అన్నారు. రాజకీయ పరిణామాల గురించి కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో చర్చించామని చెప్పారు. మున్ముందు ఎన్డీయే కూటమి ఏ విధంగా ముందుకెళ్లాలన్న దానిపై చర్చించామని తెలిపారు. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ ప్రొవిజన్ బిల్లు గురించి చర్చించామని, భూములకు సంబంధించి కంప్యూటరైజేషన్ లో కొన్ని సమస్యలు వచ్చిన విషయం వివరించామని చంద్రబాబు వెల్లడించారు. గతంలో నాయకులు, అధికారులు కలిసిపోయారని, ప్రైవేటు భూములను బలవంతంగా 22ఈ లో చేర్చారని తెలిపారు. గతంలో అటవీ భూములు కూడా ఆక్రమించారని పేర్కొన్నారు. కాగా, గుజరాత్ లో ల్యాండ్ గ్రాబింగ్ బిల్లును విజయవంతంగా అమలు చేశారని... ఏపీలోనూ బిల్లు తీసుకువచ్చామని అన్నారు. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లును త్వరగా ఆమోదించాలని అమిత్ షాను కోరామని చంద్రబాబు చెప్పారు. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లులో పట్టణ, గ్రామీణ భూములు ఉన్నాయని తెలిపారు. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు వచ్చాక భూ అక్రమాలపై పీడీ కేసులు పెడతామని స్పష్టం చేశారు. ఏపీలో గంజాయి, డ్రగ్స్ పెద్ద సమస్యగా ఉన్నాయని వెల్లడించారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు వ్యవస్థలు ఏర్పాటు చేశామని అన్నారు. గంజాయి కట్టడి చేస్తే ఉపాధితో పాటు

(మిగతా 2వ పేజీలో)

# భూములు అమ్మితే కానీ సర్కారు నడవని పరిస్థితి

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం**

**రూ.30 వేల కోట్ల విలువైన 400 ఎకరాల**

**ప్రభుత్వ భూముల అమ్మకానికి సర్కారు పన్నాగం**

**నిధుల సమీకరణ పేరుతో చవకగా భూముల అమ్మకం**



హైదరాబాద్: భూములు అమ్మితే కాని ప్రభుత్వాన్ని నడపలేని స్థితికి తెలంగాణ వచ్చిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే కారణమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. హైడ్రా, మూసీ వెంట ఇళ్ల కూల్చివేతలు.. వంటి తలాతోకలేని విధానాలతో రాష్ట్ర ఆదాయం తగ్గి ప్రభుత్వ భూములను అమ్ముకుంటే కాని ఆదాయం సమకూర్చుకోలేని స్థాయికి రేవంత్ సర్కార్ దిగజారిందని బుధవారం ఆయన ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. రూ.30 వేల కోట్ల నిధుల సమీకరణ కోసం తాజాగా హైదరాబాద్‌లోని విలువైన భూములను చవకగా అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా

(మిగతా 2వ పేజీలో)



## భారత్‌పైనా బాదుడే .. ఏప్రిల్ 2 నుంచి సుంకాలు

వైట్‌హౌజ్‌లో ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

చుట్టుముట్టిన ట్రేడ్ వార్ భయాలు

ప్రతిగా టారిఫ్‌లతోనే బదులిస్తున్న ఆయా దేశాలు

అంతర్జాతీయ వాణిజ్య సమరానికి
సర్వం సిద్ధం చేస్తున్నారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.



## అమెరికాలో కాల్పులు.. కేశంపేట యువకుడి మృతి

ఎంఎస్ సెకండియర్ చదువుతున్న ప్రవీణ్

# త్వరలో మన ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లకు

**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టీకరణ**

**దేశంలో ఆర్థిక ప్రగతికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి**

**ప్రజలపై, నూతన ఆవిష్కరణలపై భారీగా పెట్టుబడులు పెట్టాలి**

**ఈ ఏడాది ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ భవిష్యత్తుకు బ్లూప్రింట్**



న్యూఢిల్లీ: భారతదేశ ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లకు (రూ.435.17 లక్షల కోట్లు) చేరుకోవడం ఇక ఎంతోదూరంలో లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. దేశంలో ఆర్థిక ప్రగతికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ప్రజలపై, ఆర్థిక వ్యవస్థపై, నవీన ఆవిష్కరణలపై భారీగా పెట్టుబడులు పెట్టాలని

(మిగతా 2వ పేజీలో)

# అమెరికాలో కాల్పులు.. కేశంపేట యువకుడి మృతి

## ఎంఎస్ సెకండియర్ చదువుతున్న ప్రవీణ్



కేశంపేట: ఉన్నత ఆశయాలతో అమెరికా వెళ్లిన ఓ విద్యార్థి.. అక్కడ గుర్తుతెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో మృతిచెందాడు. ఈ ఘటన తల్లిదండ్రులకు తీరని విషాదాన్ని మిగిల్చింది. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రానికి చెందిన వ్యాపారి గంప రాఘవులు, రమాదేవి దంపతులకు ప్రవీణ్‌కుమార్ (27), గాయత్రి సంతానం. గీతం యూనివర్సిటీలో ఇంజనీరింగ్ పూర్తిచేసిన ప్రవీణ్.. అనంతరం 2023 ఆగస్టులో అమెరికాలోని మిల్వాకీ పట్టణంలో ఉన్న యూనివర్సిటీ ఆఫ్ విస్కాన్సిన్‌లో ఎంఎస్ చదివేందుకు వెళ్లాడు. అదే పట్టణంలోని ఓ మాల్‌లో పార్ట్ టైం ఉద్యోగం చేస్తున్నాడు. గతేడాది డిసెంబర్ 18న ఇంటికి వచ్చిన ప్రవీణ్ జనవరి 20న తిరిగి అమెరికా వెళ్లాడు. భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 2.50 నిమిషాలకు ప్రవీణ్ తల్లిదండ్రులకు ఫోన్ చేశాడు. అయితే కుటుంబ సభ్యులు ఫోన్ లిఫ్ట్ చేయలేదు. తిరిగి ఉదయాన్నే వాట్సాప్ కాల్ చేయమని మెసేజ్ పెట్టినా ప్రవీణ్ నుంచి రిప్లయ్ రాలేదు. దీంతో ఉదయం 7 గంటలకు కుమారుడి ఫోన్‌కు కాల్ చేశారు. ఫోన్ లిఫ్ట్ చేసిన అవతలి వ్యక్తులు ప్రవీణ్ వివరాలను అడగటంతో సైబర్ నేరగాళ్లు అనుకుని ఫోన్ కట్ చేశారు. మరోసారి ప్రవీణ్‌తో కలిసి రూంలో ఉండే అతని మిత్రులకు ఫోన్ చేశారు. కొద్దిసేపటి తర్వాత వివరాలు తెలుసుకున్న వారు గుర్తుతెలియని వ్యక్తులు మాల్‌లో ప్రవీణ్‌ను గన్‌తో కాల్చారని, బుల్లెట్ గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడని చెప్పడంతో కుటుంబ సభ్యులు కుప్పకూలారు. ప్రవీణ్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

**అండగా ఉంటాం: డీకే అరుణ**

అమెరికాలో మృతిచెందిన ప్రవీణ్‌కుమార్ కుటుంబ సభ్యులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి బుధవారం ప్రవీణ్ తల్లిదండ్రులను కలిసి పరామర్శించారు. అనంతరం ఎంపీతో ఫోన్‌లో మాట్లాడించారు. వివరాలను అందిస్తే మృతదేహాన్ని త్వరగా స్వదేశానికి తెచ్చేందుకు కృషి చేస్తామని ఆమె వారికి హామీ ఇచ్చారు.

# భారత్‌పైనా బాదుడే .. ఏప్రిల్ 2 నుంచి సుంకాలు

**ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెద్దన్నగా వ్యవహరించే అగ్రరాజ్యాధిపతే.. ప్రతీకార సుంకాలకు ముహూర్తం ఖరారు చేశారు మరి.**

**వచ్చే నెల నుంచి భారత్‌సహా చైనా, మరికొన్ని దేశాలపై అధిక టారిఫ్‌లుంటాయని వైట్‌హౌజ్‌లో ట్రంప్ ఇప్పుడు అధికారికంగా ప్రకటించారు.**

న్యూయార్క్/వాషింగ్టన్/న్యూఢిల్లీ, మార్చి 5: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పట్టిన పట్టు వీడటం లేదు. తమ దేశ వస్తూత్పత్తులపై అధిక సుంకాలు వేస్తున్న దేశాలపై త్వరలో ప్రతీకార సుంకాలు తప్పవంటూ గతకొద్ది రోజులుగా హెచ్చరిస్తూ వస్తున్న ట్రంప్.. అన్నంత పనికి రెడీ అయ్యారు. ఏప్రిల్ 2 నుంచి భారత్, చైనా మరికొన్ని దేశాలపై అధిక సుంకాలుంటాయని అధికారికంగా ప్రకటించారు. రెండోసారి అగ్రరాజ్యానికి అధ్యక్షుడైన ట్రంప్.. వైట్‌హౌజ్‌లో తాజాగా తొలిసారి జరిపిన కాంగ్రెస్ జాయింట్ సెషన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా అమెరికా నుంచి దిగుమతి అవుతున్న గూడ్స్‌పై భారత్ అధిక సుంకాలు వసూలు చేస్తున్నదని విమర్శించారు. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆక్షేపించారు. అందుకే తామూ అదే స్థాయిలో ఆయా దేశాలపై పరస్పర సుంకాలకు దిగబోతున్నట్టు తేల్చిచెప్పారు. దీంతో ఒక్కసారిగా వాణిజ్య యుద్ధం భయాలు చుట్టుముట్టాయి.

**100 శాతానికిపైగా..**

‘అమెరికా నుంచి భారత్‌లోకి దిగుమతి అవుతున్న ఆటోమొబైల్స్‌పై అక్కడ 100 శాతానికిపైగా టారిఫ్‌లు పడుతున్నాయి. ఇది అస్సలు సరికాదు. నిజానికి దశాబ్దాల కాలం నుంచి అమెరికా వస్తూత్పత్తులపై ఆయా దేశాలు అధిక సుంకాలు వేస్తున్నాయి. యూరోపియన్ యూనియన్ సభ్య దేశాలు, చైనా, బ్రెజిల్, ఇండియా, మెక్సికో, కెనడాల గురించి మీరు వినే ఉంటారు. అమెరికా కంటే ఎక్కువగా టారిఫ్‌లు వేస్తున్న దేశాల సంఖ్య లెక్కే లేదు మరి. ఇప్పుడు వాటన్నిటిపై అమెరికా కూడా అధిక టారిఫ్‌లు వేసేందుకు సిద్ధమైంది’ అని ట్రంప్ అన్నారు. గత నెల అమెరికా పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీతో కూడా ప్రతీకార సుంకాలు తప్పవని ట్రంప్ స్పష్టం చేసిన సంగతి విదితమే.

**ప్రతీకార సుంకాలు**

ట్రంప్ ప్రకటన నేపథ్యంలో ఆయా దేశాలూ ప్రతీకార సుంకాలకు సై అంటున్నాయి. ఆదివారం తమ నిర్ణయం వెల్లడిస్తామని మెక్సికో తెలిపింది. చైనా కూడా అమెరికా నుంచి తమ దేశంలోకి దిగుమతి అవుతున్న ప్రధాన వ్యవసాయోత్పత్తులపై 15 శాతం వరకు అదనపు సుంకాలు తప్పవని హెచ్చరించింది. కెనడా ఈ నెల 4 నుంచే ప్రతీకార సుంకాలకు దిగింది. 30 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా గూడ్స్‌పై 25 శాతం సుంకాలు వేసింది. అయితే కెనడా, మెక్సికోలపై 25 శాతం అదనపు టారిఫ్‌లను వేస్తున్న అమెరికా.. చైనాపై 10



శాతం అదనపు టారిఫ్‌లను వేసింది. మొత్తానికి ట్రంప్ సుంకాలు మొదలైతే వచ్చే నెలలో వాణిజ్య యుద్ధం తీవ్ర స్థాయికి చేరడం ఖాయమే.

**ట్రంప్ ఏమంటున్నారు?**

సుంకాలపై భారత్ చాలా కఠినం. భారతీయ మార్కెట్‌లో అమ్మాలంటే అమెరికా సంస్థలకు కష్టంగా మారుతున్నది. 30-60 శాతం.. కొన్నింటిపై 70 శాతం, ఆపైనే సుంకాలను విధిస్తున్నారు. అమెరికా ఆటోమొబైల్ కంపెనీలు తమ కార్లను భారత్‌లో అమ్మడం గగనమే.భారత్‌తో అమెరికా వాణిజ్య లోటు దాదాపు 100 బిలియన్ డాలర్లుగా ఉన్నది. దక్షిణ కొరియాకు మిలిటరీ సాయం చేశాం. ఎన్నో రకాలుగా అండగా ఉన్నాం. అయినా అమెరికాపై 4 రెట్లు అధికంగా సుంకాలు వేస్తున్నది ఆ దేశం. అలాగే సగటున చైనా రెండు రెట్లు ఎక్కువగా టారిఫ్‌లు వేస్తున్నది. అమెరికాపై ఎంత సుంకాలు వేస్తారో.. అంతే సుంకాలు ఆ దేశాలపై ఉంటాయి. కెనడా, మెక్సికోలకు సాయం చేసినా అపకారమే చేస్తున్నాయి. అందుకే ప్రతీకార సుంకాలకు దిగుతున్నాం.



# కృష్ణమ్మను చేరిన గోదారి

**రాజీవ్ లింక్‌కెనాల్ ద్వారా ఎన్ఎస్‌పీ కాల్వలోకి గోదావరి జలాలు**

**100 కి.మీ. ప్రయాణించి ఖమ్మం జిల్లాకు చేరిన నీరు**

**గోదావరి జలాలతో సాగర్ ఆయకట్టు స్థిరీకరణ**

ఖమ్మం: ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు చేపట్టిన సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి ఒక కీలకఘట్టం సాకారమైంది. ప్రాజెక్టులోని మూడు పంపుహౌస్‌ల నుంచి 100 కి.మీ. మేర ప్రయాణించిన గోదావరి జలాలు బుధవారం రాత్రి ఏన్కూరు మండలం అక్కినాపురం తండా 52వ కి.మీ. వద్ద ఎన్ఎస్‌పీ (నాగార్జునసాగర్ ప్రాజెక్టు) కాల్వకు చేరాయి. ఈ సందర్భంగా జూలూరుపాడు మండలం వినోబానగర్ వద్ద రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించి.. పుష్పాభిషేకం చేశారు. సాగర్ ఆయకట్టు స్థిరీకరణ: సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని నాగార్జునసాగర్ ఆయకట్టుకు అందించేందుకు ప్రభుత్వం ఏన్కూరు లింక్ కెనాల్(రాజీవ్ కెనాల్) నిర్మాణం చేపట్టింది. 8.6 కి.మీ. పొడవైన ఈ కెనాల్‌కు రూ.97 కోట్లు కేటాయించారు. గత ఏడాది మే నెలలో ప్రారంభమైన పనులు పూర్తికావడంతో జూలూరుపాడు, ఏన్కూరు మండలాల్లో 7,500 ఎకరాలు, వైరా ప్రాజెక్టు కింద 17 వేల ఎకరాల ఆయకట్టుతో పాటు సత్తుపల్లి, మధిర నియోజకవర్గంలోని మిగతా ఆయకట్టుకు కూడా సీతారామ పనులు పూర్తికాగానే నీరు అందనుంది. సీతారామ ప్రాజెక్టులో భాగంగా 104 కి.మీ. మేర కాల్వల త వ్వకం పూర్తయ్యింది. జూలూరుపాడు మండలం వరకు ప్రాజె క్టు పూర్తికాగా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొంతమేరకు పెండింగ్‌లో ఉంది. సత్తుపల్లి మండలం యాతాలకుంట వద్ద, కూసుమంచి మండలం పాలేరు వద్ద టన్నెల్ నిర్మాణాలు కొన సాగుతున్నాయి. మరికొన్ని చోట్ల భూసేకరణ సమస్యలతో జాప్యం జరుగుతోంది. పాలేరు వరకు ప్రధాన కాల్వ నిర్మాణం పూర్తి కావడానికి సమయం పట్టనుండగా ఏన్కూరు వద్ద ఎన్నెస్పీ కాల్వకు గోదావరి జలాలు చేర్చేలా రాజీవ్ లింక్ కెనా ల్ నిర్మాణం చేపట్టారు. దీంతో వైరా, సత్తుపల్లి, మధిర నియో జకవర్గాలకు తొలుత గోదావరి జలాలు అందుతున్నాయి. తొలిదశలో ఒక పంపుహౌస్‌లో ఒక మోటార్ నడిపించడం ద్వారా 1,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. గంటకు మూడు కిలోమీటర్లు చొప్పున ప్రవహించిన నీరు జూలూరుపాడు మండలం వినోబానగర్ వద్ద రాజీవ్ లింక్ కెనాల్‌కు బుధవారం చేరింది. ఇక్కడ నుంచి పరవళ్లు తొక్కుతూ 8.6 కి.మీ. ప్రవహించి ఏన్కూరు మండలం అక్కినాపురం తండా వద్ద ఎన్నెస్పీ కాల్వలో బుధవారం రాత్రి కలిశాయి. ఆపై 12 కి.మీ. ప్రయాణించి 38వ కి.మీ. వద్ద యూటీ నుంచి వైరా రిజర్వాయర్‌లోకి గోదావరి జలాలు చేరుతాయి. మధిర, సత్తుపల్లి మండలాలకు కూడా నీరు చేరుతుంది.

# ఐఏఎస్‌లది ఆధిపత్య ధోరణి

**ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌లపై పెత్తనం చలాయించాలని చూస్తారు**

**సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ ఆగ్రహం**



న్యూఢిల్లీ: ఐఏఎస్ అధికారులు ఎప్పుడూ ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌లపై ఆధిపత్యం ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తారని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ వ్యాఖ్యానించారు. అందుకే ఐఏఎస్‌ల మాట మేం ఎందుకు వినాలనే అసహనం, అసంతృప్తి ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల్లో గూడుకట్టుకుపోయిందని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ఒక కేసును జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్‌ల ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. అటవీ అధికారులు తమ ఆదేశాలను పాటించాలని ఐఏఎస్ అధికారులు కోరడంపై ధర్మాసనం విస్తృతంగా చర్చించింది. ఇండియన్ అడ్మిస్ట్రేటివ్ సర్వీసెస్, ఇండియన్ పోలీస్ సర్వీసెస్, ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ అధికారుల మధ్య జరుగుతున్న ఈరఖ్య యుద్ధాన్ని ప్రస్తావిస్తూ జస్టిస్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐఏఎస్‌లకు ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌లకు మధ్య బేదాభిప్రాయాలు లేవని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చేసిన వాదనను జడ్జి తప్పుబట్టారు. “నేను ప్రభుత్వ న్యాయవాదిగా మూడేళ్లు పనిచేశా. న్యాయమూర్తిగా 22 ఏళ్లుగా సేవలందిస్తున్నా. ఇన్నేళ్లలో నేను గమనించింది ఏంటంటే ఐఏఎస్‌లు ఎప్పుడూ ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌లపై ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని చూస్తుంటారు. ఈ వివాదం అన్ని రాష్ట్రాల్లో ఉంది. అందరూ ఒకే అఖిల భారత సర్వీస్‌లకు సంబంధించిన ఉన్నతాధికారులమే అయినప్పుడు ఐఏఎస్‌ల మాటే ఎందుకు వినాలి? అనే అసంతృప్తి ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌లలో ఉంది. ఈ విధానం మారాలి. ఈ విషయంలో అందర్నీ సమానంగా చూడాలని భావన ఐఏఎస్‌లలో కల్పించండి” అని కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు జస్టిస్ గవాయ్ సూచించారు. అధికారుల మధ్య ఉన్న అంతర్గత వివాదాలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని కేంద్రం తరఫున తుషార్ కోర్టుకు తెలిపారు. జడ్జీలు కేసు తదుపరి విచారణను వచ్చే నెలకు వాయిదావేశారు.

# బీజేపీకే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ

## కాంగ్రెస్ అభ్యర్థిపై గెలిచిన అంజిరెడ్డి

బీజేపీ మెజారిటీ సాధించింది. మొదటి ప్రాధాన్యత ఓట్లు లెక్కింపు పూర్తయ్యాక బీజేపీ అభ్యర్థికి 75,675 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థికి 70,565 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థికి 60,419 ఓట్లు వచ్చాయి. ఏ అభ్యర్థికీ గెలుపు టార్గెట్ కోటా అయిన 1,11,672 ఓట్లు రాలేదు. గెలుపు కోటాను చేరుకోవడానికి అంజిరెడ్డికి 35,997 ఓట్లు, నరేందర్‌రెడ్డికి 41,107 ఓట్లు, ప్రసన్న హరికృష్ణకు 51,253 ఓట్లు అవసరం అయ్యాయి. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయ్యే సరికి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డిపై బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి కేవలం 5,110 ఓట్ల అధిక్యం సాధించారు. గెలుపు కోటాకు కావాల్సిన ఓట్లకు ఎవరూ చేరుకోకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్ల కోసం తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థులను వరుస క్రమంలో ఎలిమినేట్ చేస్తూ కౌంటింగ్ కొనసాగించారు. ఈ క్రమంలో 53 మంది ఎలిమినేట్ అయ్యారు. అయినా ఎవరూ కోటా ఓట్లు సాధించలేదు. దీంతో చివరకు బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణను ఎలిమినేట్ చేసి, రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కించారు.

**అధిక ఓట్లు సాధించిన అంజిరెడ్డి**

అయితే ఇద్దరూ కోటా ఓట్లను చేరుకునే పరిస్థితి లేకపోవడంతో అధిక ఓట్లతో ఆధిక్యంలో ఉన్న బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డిని విజేతగా ప్రకటించాలనుకున్నారు. కానీ, దానిపై కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి అభ్యంతరం తెలిపారు. ఇద్దరిలో ఎవరికీ గెలుపు కోటా ఓట్లు రానందున ఫలితాన్ని ప్రకటించొద్దని అవసరమైతే మూడో ప్రాధాన్యత ఓట్లను లెక్కించాలని రిటర్నింగ్ ఆఫీసర్‌ను కోరారు. దీంతో అధికారులు ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించారు. చివరకు మిగిలిన ఇద్దరిలో అత్యధిక ఓట్లు సాధించిన అభ్యర్థిని విజేతగా ప్రకటించాలన్న ఆదేశాల మేరకు బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డిని బుధవారం అర్ధరాత్రి విజేతగా ప్రకటించారు. దీంతో కౌంటింగ్ హాల్ నుంచి నరేందర్‌రెడ్డి బయటకు వచ్చారు. ఆయన్ను మీడియా చుట్టుముట్టగానే భావోద్వేగానికి గురై.. కన్నీటి పర్యంతమయ్యారు. ఏమీ మాట్లాడలేక పోయారు. గురువారం ఉదయం ప్రెస్‌మీట్ పెడతామని ఆయన అనుచరులు మీడియాకు చెప్పగా, నరేందర్‌రెడ్డి కారు ఎక్కి అంబేడ్కర్ స్టేడియం నుంచి వెళ్లిపోయారు.

**చెల్లని ఓట్లు.. సహకరించని పార్టీ !**

నరేందర్‌రెడ్డి ఓటమిలో చెల్లని ఓట్లు కీలక పాత్ర పోషించాయి. చిన్న చిన్న పొరబాట్లతో దాదాపు 28వేలకుపైగా గ్రాడ్యుయేట్ ఓట్లు చెల్లకుండా పోయాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. 28 వేల చెల్లని ఓట్లలో 15 వేలకుపైగా నరేందర్‌రెడ్డికి వచ్చినవే కావడం గమనార్హం. అందుకే ఓడిన బాధ కంటే కూడా తన ఓట్లు చెల్లకుండా పోయి ఓటమికి దారి తీయడం ఆయన అనుచరులు జీర్ణించుకోలేకపోతున్నారు. పెద్దపల్లి జిల్లా నాయకులు తరహాలో మిగిలిన మూడు జిల్లాల ముఖ్యనేతలు తమకు సహకరించకపోవడం కూడా తమ ఓటమికి మరో కారణమని నరేందర్‌రెడ్డి వర్గం వాపోయింది. కరీంనగర్ ఎన్నికల సభలోనూ సాక్షాత్తూ ముఖ్యమంత్రి ఈ సీటు ఓడిపోతే తన ప్రభుత్వానికి వచ్చే ఢోకా ఏమీలేదని వ్యాఖ్యానించడం కూడా తమకు ప్రతికూలంగా మారిందని ఆయన అనుచరులు గుర్తు చేశారు. కాంగ్రెస్ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోవడంతో ఆ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి.

# ఇవాళ రెండు కీలక సమావేశాలు జరిగాయి: ఢిల్లీలో చంద్రబాబు

ప్రోత్సాహకాలు కూడా ఇస్తామని ప్రకటించారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు మరో బిల్లు తీసుకువస్తున్నామని చంద్రబాబు వివరించారు. రెండు బిల్లుల గురించి కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. “గత ప్రభుత్వ హయాంలో భారీగా అధికార దుర్వినియోగం జరిగింది. పెద్ద ఎత్తున ఆర్థిక నేరాలు చోటుచేసుకున్నాయి. గత సర్కారు రూ.10 లక్షల కోట్ల అప్పులు, బకాయిలు మిగిల్చి వెళ్లింది. రుణాలు తీసుకునే సామర్థ్యం ఏపీకి జీరోగా ఉందని నీతి ఆయోగ్ వెల్లడించింది. గతంలో ఎఫ్ఆర్ బీఎం పరిధులు కూడా దాటిపోయారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఎన్నో ఆశలు ఉన్నాయి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ప్రజలు కూటమికే పట్టం కట్టారు. ఏపీ 12.94 శాతం వృద్ధిరేటుతో ముందుకు వెళుతోంది. ఈ ఏడాది నుంచి 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ముందుకు వెళతాం. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో చర్చించాం. వంశధార, నాగావళి, గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానం జరగాలి. నదుల అనుసంధానంతో కరవు ప్రాంతం రాయలసీమకు ప్రయోజనం కలుగుతుంది. సముద్రంలోకి వృథాగా పోయే నీటిని పోలవరం ప్రాజెక్టుకు వాడుకోవాలని ఆలోచన. గోదావరిని బనకచర్లకు అనుసంధానిస్తే రాయలసీమకు గేట్ వేగా మారుతుంది” అని చంద్రబాబు వివరించారు.

# భూములు అమ్మితే కానీ సర్కారు నడవని పరిస్థితి

శేరిలింగపల్లి మండలం కంచ గచ్చిబౌలి పరిధిలో ఉన్న 400 ఎకరాల భూములను అమ్మడం లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు మాట మార్చారన్నారు. అసెంబ్లీని మోసం చేసిన రేవంత్, ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పులు చేసినప్పటికీ, ఎన్నో సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతులు, పేదలను ఆదుకున్నామన్నారు. 70 లక్షల మంది రైతులకు రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు, రూ.28 వేల కోట్ల రుణమాఫీ, రూ.6 వేల కోట్లతో రైతు బీమా, లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని తమ ప్రభుత్వం అందించిందన్నారు. అలాగే, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామసాగర్ వంటి సాగునీటి ప్రాజెక్టులు, 45 వేల చెరువుల పునరుద్ధరణ, 45 లక్షల మందికి ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్, కల్యాణ లక్ష్మి పథకాల అమలు, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్ కాలేజీలను ప్రారంభించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేవలం 15 నెలల పాలనలోనే రూ. 1.65 లక్షల కోట్ల పైచిలుకు అప్పు చేశారని ఆరోపించారు. అవగాహన రాహిత్యంతో శ్రీశైలం సొరంగాన్ని కుప్పకూల్చి 8 మంది ప్రాణాలు బలితీసుకున్న బాధ్యతలేని ప్రభుత్వం రేవంత్‌ది అన్నారు.

## త్వరలో మన ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లకు

భాగస్వామ్యపక్షాలకు పిలుపునిచ్చారు. ఆర్థిక వృద్ధికి, ఉద్యోగాల సృష్టికి పెట్టుబడులు అత్యంత కీలకమని వివరించారు. ‘బడ్జెట్ అనంతరం ఉద్యోగాలు, ఉపాధి కల్పన’పై బుధవారం జరిగిన వెబినార్‌లో ప్రధాని మోదీ మాట్లాడారు. 2014 నుంచి తమ ప్రభుత్వం 3 కోట్ల మంది యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చిందని అన్నారు. దేశవ్యాప్తంగా 1,000 ఐటీఐలను అప్‌గ్రేడ్ చేయాలని, ఐదు ‘సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్’లు నెలకొల్పాలని నిర్ణయించినట్లు తెలిపారు. 2015 నుంచి 2025 దాకా ఇండియా ఆర్థిక వ్యవస్థ 66 శాతం వృద్ధి చెందినట్లు ఈ ఏడాది ఫిబ్రవరిలో ఐఎంఎఫ్ నివేదిక వెల్లడించినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థ 3.8 ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని హర్షం వ్యక్తంచేశారు. వెబినార్‌లో ప్రధాని మోదీ ఇంకా ఏం మాట్లాడారంటే... “ప్రపంచంలోని అత్యున్నత ఆర్థిక వ్యవస్థలను మనం అధిగమించాం. ఇండియా త్వరలో 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడం తథ్యం. ఆర్థిక వ్యవస్థ పరుగులు పెట్టాలంటే సరైన దిశలో సరైన పెట్టుబడులు పెట్టడం అత్యంత కీలకం. ఇందుకోసం కేంద్ర బడ్జెట్‌లో పలు ప్రతిపాదనలు చేశాం. వాటిని అమలు చేయడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. భాగస్వామ్యపక్షాలన్నీ ఇందులో పాలుపంచుకోవాలి.



## నల్లమాడ ఎంపీడీవో కార్యాలయ
## పరపాలనాధికారిగా బాధ్యతలు స్వీకరించిన గజ్జల శ్రీనివాస్ రెడ్డి
### శ్రీనివాస్ రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు

నల్లమాడ,జన సముద్రం న్యూస్,మార్చి 05:-

నల్లమాడ ఎంపీడీవో కార్యాలయ పరపాలనాధికారిగా పదోన్నతి పొందిన గజ్జల శ్రీనివాస్ రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఆజాద్ అధ్యక్షతన టీడీపీ నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. విధులలో పారదర్శకంగా పనిచేయాలని నాయకులు సూచించారు.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించేందుకు తమవంతు కృషి తప్పక చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొట్లో మంజూ రెడ్డి,డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, పులగంపల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,చిన్నపరెడ్డి,రామప్ప,నరసింహులు,రవికుమార్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపల్లి గ్రామం లో గడ్డివాము దగ్ధం

జనసముద్రం న్యూస్ మార్చి 5 ( పామిడిరూరల్ ) పామిడి మండల పరధి లో ఉన్నటువంటి పామిడి కొత్తపల్లి గ్రామానికి చెందిన మారపరెడ్డి హరినాథ్ రెడ్డి, చెందిన వరిగడ్డి వామికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం జరిగింది. గడ్డివామి కాలీ పోవడంతో రైతుకు సుమారు 50,000 రూపాయలు జరిగిందాన్నారు.గడ్డివామి కాలిపోవడంతో ఆ రైతు ఆవేదన కు గురి అయ్యాడు.





## చందవరం అంగన్వాడి సెంటర్లలో ఈ సి సి ఈ డే

దొనకొండ మార్చి 05 జన సముద్రం : మండలంలో చందవరం పంచాయతీలో ఉన్న అన్ని అంగన్వాడి సెంటర్లలో ఈ సి సి ఈ డే నిర్వహించడం అయినది సోమవారం పంచాయతీలో ఉన్న అన్ని అంగన్వాడి సెంటర్లలో నిర్వహించడం జరిగింది ఈ. ఈ సి సి ఈ డే సందర్భంగా అంగన్వాడి సెంటర్లలో ఉన్న తల్లులందరికి ప్రీస్కూల్ ఒక ప్రాధాన్యతను గురించి పిల్లలకు బరువు ఎత్తు ను తల్లులు ముందు తీసి వారికి బరువ ఎత్తు గురించి పిల్లల యొక్క ఆరోగ్యం గురించి సలహాలు ఇవ్వడం అయినది చందవరం హై స్కూల్ లో కిశోర్ బాలికల గురించి వృత్తి నైపుణ్యత గురించి హై స్కూల్ హెడ్ మాస్టర్ కే శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులు ఉన్నత చదువులు గురించి వృత్తి నైపుణ్యత గురించి పిల్లలకు తల్లి దండ్రులుకు వివరించారు. ఈ సందర్భంగా దొనకొండ సెక్టార్ ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ సుబాషిణి, వీఆర్వో అర్లయ్య , అంగన్వాడి వర్కర్స్ డి లక్ష్మి, సి హెచ్ బేబీ సరోజినీ, లక్ష్మిదేవి విజయ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




## పొలం పిలుస్తోంది.
## మినుము పంటను పరిశీలిస్తున్న ఏవో నిర్మలాదేవి.

జన సముద్రం న్యూస్ ,మార్చి 5 పుల్లల చెరువు

మండలంలోని ఇసుక త్రిపురవరం,మానేపల్లి గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన గ్రామసభలో మండల వ్యవసాయాధికారిని శ్రీమతి పి.నిర్మలాదేవి మాట్లాడుతూ,ప్రస్తుతం మినుములో రసం పీల్చు పురుగులు ఎక్కువ గా కనిపిస్తున్నాయని,వీటి నివారణ కు ఏనిఫెట్ 1గ్రాము లీటర్ నీటికి లేదా ఏసీతామిప్రిడ్ 0.2 గ్రాముల లీటర్ నీటికి లేదా డైమితోయేట్ 2 ఎంఎల్ లీటర్ నీటికిలేదా ట్రైజోపకాస్ 1.25 ఎంఎల్ 1 లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో విఎఏ లు టి.వసంత రెడ్డి,ఆర్.కొండా నాయక్,రైతులు పాల్గొన్నారు.

# కాలువల్లో నీరు సక్రమంగా ప్రవహించే పనులు
# నీటి సంఘాలకే అప్పగించాలి:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**రైతులకు మేలు జరిగేలా తీసుకోవలసిన చర్యలను...**

**అసెంబ్లీ సమావేశాల క్వశ్చన్ అవర్లో సభ దృష్టికి తీసుకొచ్చిన....ఎమ్మెల్యే రాము**

**ఎమ్మెల్యే రాము సూచనలపై స్పందించిన ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు**

**నీటి సంఘాల భాగస్వామ్యంతో రైతులకు సేవ చేయాడమే సీఎం చంద్రబాబు లక్ష్యం: మంత్రి రామానాయుడు**

**వర్కులు నీటిసంఘాలకు అప్పగించాల్సిందిగా... ఇరిగేషన్ శాఖకు చెప్పడం జరిగింది:మంత్రి రామానాయుడు**

**ఎమ్మెల్యే రాము చాల చక్కటి సూచనలు చేశారు:ఉప సభాపతి రఘురామకృష్ణంరాజు**



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్.05. రైతులకు మేలు జరిగేలా ఇరిగేషన్ కాలువల్లో సక్రమంగా నీరు ప్రవహించే పనులను స్థానికంగా ఉండే రైతు సంఘాలకు అప్పగించాలని అసెంబ్లీ సమావేశాల క్వశ్చన్ అవర్లో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము పలు సూచనలు చేశారు... కాలువల్లో పనులు చేయడానికి కాంట్రాక్టులు దక్కించుకున్న వారు సమస్యలను గాలికి వదిలేసి.. డబ్బులను జేబులో వేసుకోవడమే పరమావధిగా పనిచేస్తున్నారన్నారు. కాంట్రాక్టర్లు చేసే నిర్లక్ష్యానికి కాలవల్లో సమస్యలు పరిష్కారం కాక రైతులు నష్టపోవాల్సి వస్తుందని సభ ముఖంగా ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు. కాలవల ప్రాధాన్యత తెలిసిన నీటి సంఘాలకు.... సమస్యలను చిన్నచిన్న వర్కులుగా విభజించి కాంట్రాక్టులు అప్పగించాలని ఎమ్మెల్యే రాము సూచించారు.ఎమ్మెల్యే రాము ప్రశ్నలకు స్పందిస్తూ ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు సభలో వివరణ ఇచ్చారు..2014-19 టిడిపి పాలనలో స్థానికంగా ఉన్న రైతుల భాగస్వామ్యంతో... నీటి సంఘాల ఆధ్వర్యంలో పనులు సజావుగా జరిగేవన్నారు.2019-24 కాలంలో నీటి సంఘాలను రద్దు చేయడంతో... ఇరిగేషన్ వ్యవస్థ నిర్వీర్యమై, విధ్వంసం చెందిందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే 60 వేల మంది రైతుల భాగస్వామ్యంతో తిరిగి నీటి సంఘాలను పునరుదించినట్లు సభా వేదికగా మంత్రి రామానాయుడు తెలియచేశారు.కాలువల శివారు ప్రాంతాలకు నీరు రాకపోతే స్థానిక రైతులు.. నీటి సంఘాల అధ్యక్షుడి దృష్టికి తీసుకువస్తున్నారని.. తద్వారా సమస్య పరిష్కారం కావడమే కాక రైతులందరికీ నీరు అందుతుందని మంత్రి రామానాయుడు తెలియచేశారు. ప్రస్తుతం డిసి చైర్మన్లు, డెల్టా చైర్మన్లు, నీటి సంఘాల అధ్యక్షులు కొన్నిచోట్ల జేబులో డబ్బులను ఖర్చు చేస్తూ... సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారని మంత్రి వివరించారు.గత టిడిపిలో హయంలో జరిగిన మాదిరిగానే పెరిగిన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకొని 10 లక్షల వరకు వర్కులను నామినేటెడ్ పద్ధతిలో స్థానిక నీటి సంఘాలకి అప్పగించేలా నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు చెప్పడం జరిగిందని మంత్రి రామానాయుడు తెలిపారు. నీటి సంఘాల భాగస్వామ్యంతోనే రైతులకు సేవ చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారని సభలో మంత్రి రామానాయుడు అన్నారు.ఎమ్మెల్యే రాము చాలా చక్కటి సూచనలు చేశారనీ ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు అన్నారు. మా నియోజకవర్గంలో పలువురు నీటి సంఘాల అధ్యక్షులు బిల్లుల గురించి ఆలోచించకుండా కాలవల్లో సమస్యలు పరిష్కరించడానికి సొంత డబ్బులు ఖర్చు చేస్తున్నారని అన్నారు.అదేవిధంగా ఆక్వాకల్చర్ లో వినియోగించిన నీటిని పంట కాలువల్లోకి వదలకుండా...డ్రైన్లలో మాత్రమే వదిలేలా చర్యలు తీసుకోవాలని మంత్రి రామానాయుడుకు సూచించారు. ఈ ప్రక్రియను సక్రమంగా ఇంప్లిమెంట్ చేస్తే ఆక్వా అభివృద్ధితోపాటు, వ్యవసాయ రైతాంగానికి కూడా ఇబ్బందులు లేకుండా సంతోషంగా ఉంటారని, ఆక్వా అధికంగా ఉండే ఉమ్మడి పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాలో ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సభలో ఉప సభాపతి రఘురామకృష్ణంరాజు.. మంత్రి రామానాయుడుకు సూచించారు. ఈ సందర్భంగా సభకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలియచేశారు.



## శుద్ధ మల్ల ఓబుల్ రెడ్డి గారి
## పల్లె ప్రజల దాహార్తి తీర్చిన మంత్రి మండిపల్లి

రామాపురం జనసముద్రం న్యూస్ మార్చ్ 5

అన్నమయ్య జిల్లా రామాపురం మండలం శుద్ధ మల్ల గ్రామం లోని ఓబుల్ రెడ్డి గారి పల్లి నందు ఆంధ్రప్రదేశ్ రవాణా. యువజన. క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు ఓబుల్ రెడ్డి గారి పల్లి నందు వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో మంచినీటి బోరు వేయడం జరిగినది ఈ బోరు నందు2.ఇంచులు నీళ్లు పడడం జరిగినది ఇందుకు ప్రజలు మంత్రి కి మరియు వారి సోదరునికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో. మద్దిరేవుల రమేష్ రెడ్డి. ఆగ్రో వెంకట్రాంరెడ్డి. గడికోట ధన ఆంజనేయ రెడ్డిచంద్రహాస్ రెడ్డి. ప్రసాద్ రెడ్డి. భాస్కర్ రెడ్డి. సుమో చంద్రశేఖర్ రెడ్డి. సుద్దమల్ల శంకరయ్యశ్రీరాములు పాల్గొన్నారు



## ఉపాధి కూలీలు వలసలు వెళ్లకుండా ఆపండి
### పుట్టపర్తిలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల ధర్నా

పుట్టపర్తి, జన సముద్రం న్యూస్,మార్చి05 :-

ఉపాధి హామీ కూలీలు వలసలు వెళ్లకుండా ఆపాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలస్వామి, కదిరప్ప పేర్కొన్నారు. బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర పిలుపు మేరకు జిల్లా డ్వామా పిడి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు బాలస్వామి,కదిరిప్ప లు మాట్లాడుతూ ఉపాధి పని దినాలు పెంచాలన్నారు.గ్రామీణ పేదలు వలసలు వెళ్లకుండా 200 రోజులు ఉపాధి పని దినాలు పెంచి,పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించాలని,కనీస వేతనం 700 రూపాయలు ఇవ్వాలన్నారు.ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు అనేక సమస్యలతో సతమత మవుతున్నారన్నారు.కూలీలకు తగిన వేతనం ఇవ్వడం లేదని పే స్లిప్స్ ఇవ్వకపోవడంతో చేసిన పనికి ఎంత కూలి వస్తుందో కూడా తెలియడం లేదన్నారు. పనిముట్లు లేక ఉపాధి కూలీలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు ఫోటోల విధానానికి స్వస్తి పలికి,పని ప్రదేశాల్లో నీడ,నీరు,మజ్జిగ సౌకర్యం కల్పించాలన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి ఈ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఉపాధి హామీలో రాజకీయ జోక్యాన్ని,అధికార పార్టీ నాయకుల ప్రమేయాన్ని నివారించాలన్నారు. గ్రామాలు వదిలి వలసలు వెళ్లిన వారిని తిరిగి గ్రామాలలో రప్పించి ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు.ఉపాధి హామీ చట్టంలో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ కారణాలతో తీసివేసిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. సిబ్బందిపై కక్ష సాధింపు వేధింపులు ఆపాలన్నారు. అనంతరం డ్వామా పిడి విజయ ప్రసాద్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కుల్లాయప్ప, నాయకులు లక్ష్మీనారాయణ, చౌడప్ప,ముత్యాలప్ప,దాసు ,సన్న పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.




## పరిశ్రమలతో యువతకు
## ఉద్యోగ అవకాశాలు: మైనంపల్లి

జనసముద్ర%శీ% న్యూస్ చిన్న శంకరంపెట మండలం మార్చ్ 5 మెదక్ జిల్లా

పరిశ్రమలు ఏర్పడడంతో నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. బుధవారం చిన్నశంకరంపేట మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ రాజ్ స్టీలు పరిశ్రమను ఆయన ప్రారంభించారు. పరిశ్రమలు ఏర్పడడంతో చుట్టూ ఉన్న గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, పరిశ్రమ యాజమాన్యాలు సి ఎస్ ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పట్టణ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, గంగా నరేందర్, లక్ష్మణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు



## ప్రోత్సాహం ఉంటే విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తారు
## ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి జిల్లా మార్చి 5 (జనసముద్రం): సి.వి.రామన్ ట్యాలెంట్ స్కూల్ ఆధ్వర్యములో అలరించిన వైద్య విజ్ఞాన ప్రదర్శన. ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, సి. విరామన్ టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్.మురళీధర్ ఆధ్వర్యములో నిర్వహించిన వైద్య విజ్ఞాన ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి, వైద్య విజ్ఞాన ప్రదర్శన ప్రారంభించి విద్యార్థులు ప్రదర్శనలు తిలకించారు. తెలంగాణ సంస్కృతులను, వృత్తి నైపుణ్యాలను, ఆధునిక కాలంలో నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న పలు అంశాలను విద్యార్థులు కన్నులకు కట్టినట్లు రూపొందించారు. విద్యార్థుల సృజనాత్మకతను చూసి మాజీ మంత్రి మురిసిపోయారు. శ్రద్ధగా ప్రదర్శన చూసి వివిధ విభాగాలలో విద్యార్థులు రూపొందించిన అంశాలును చూసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తే ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారు అని కొనియాడారు, ఇంత గొప్పగా వైద్య విజ్ఞాన ప్రదర్శన నిర్వహించిన స్కూల్ యాజమాన్యాన్ని,అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకిటి.శ్రీధర్, నందిమల్ల.అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, కంచ.రవి, శివ లక్ష్మణ్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మురళీధర్, డాక్టర్ శారద, డాక్టర్.హరికృష్ణ, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్.సిద్ధార్థ, డాక్టర్.మౌనిక, సత్తార్, నవీన్ కుమార్, షబానా, జనజ్వాల. రాధాకృష్ణ, గంధం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ వ్యవసాయ కార్మికుల డిమాండ్ల సాధనకై మార్చి 12న చలో

## విజయవాడ మహా ధర్నాకు పేదలంతా తరలిరావాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు

ఎం జీవరత్నం పిలుపునిచ్చారు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి మార్చి5జంగారెడ్డిగూడెం మార్చి 5వ తేదీ బుధవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో చలో విజయవాడ కర్రపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎంజీవరత్నం మాట్లాడుతూ వంద రోజులు ఉపాధి పని పూర్తి చేసుకున్న గ్రామీణ పేదలకు అదనంగా పని దినాలు సమ్మర్ అలవెన్స్ ప్లే స్లిప్పులు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి వలస కార్మికులకు ఉచితంగా రవాణా సౌకర్యం బియ్యం గ్యాస్ బండ అందించాలని ప్రమాదాల్లో చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల నగదు రెండు ఎకరాల భూమి ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి 12000 వేలు నగదు మూడు సెంట్లు స్థలం ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల నగదుతో పాటు ప్రతి దళిత కాలనీకి రెండు ఎకరాల స్మశాన స్థలం ఉపాధి మేట్లకు ఐదు రూపాయలు పారితోషకం ఇవ్వాలని మార్చి 12వ తేదీన విజయవాడలో భారీ ధర్నా చేపట్టామని ఈ ధర్నాకు జిల్లా నుంచి ప్రతి మండలం ప్రతి గ్రామం నుండి ఉపాధి హామీ కూలీలు పేదలు పెద్ద ఎత్తున కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు రాష్ట్రంలో రెండు కోట్ల మంది పేదలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు.ఉపాధి హామీ వ్యవసాయ కార్మికుల డిమాండ్ల సాధనకై మార్చి 12న చలో విజయవాడ మహా ధర్నాకు తరలిరావాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం జీవరత్నం పిలుపునిచ్చారుజంగారెడ్డిగూడెం మార్చి 5వ తేదీ బుధవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో చలో విజయవాడ కర్రపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎంజీవరత్నం మాట్లాడుతూ వంద రోజులు ఉపాధి పని పూర్తి చేసుకున్న గ్రామీణ పేదలకు అదనంగా పని దినాలు సమ్మర్ అలవెన్స్ ప్లే స్లిప్పులు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి వలస కార్మికులకు ఉచితంగా రవాణా సౌకర్యం బియ్యం గ్యాస్ బండ దించాలని ప్రమాదాల్లో చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల నగదు రెండు ఎకరాల భూమి ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి 12000 లు నగదు మూడు సెంట్లు స్థలం ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల నగదుతో పాటు ప్రతి దళిత కాలనీకి రెండు ఎకరాల స్మశాన స్థలం ఉపాధి మేట్లకు ఐదు రూపాయలు పారితోషకం ఇవ్వాలని మార్చి 12వ తేదీన విజయవాడలో భారీ ధర్నా చేపట్టామని ఈ ధర్నాకు ప్రతి గ్రామం నుండి ఉపాధి హామీ కూలీలు పేదలు పెద్ద ఎత్తున కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు రాష్ట్రంలో రెండు కోట్ల మంది పేదలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. వీరికి సొంత ఆస్తులు లేవని చదువుకున్న వారికి ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు లేక నిత్యం పొట్టకూటి కోసం ఏ పని దొరికితే ఆ పనికి డిగ్రీ పీజీ చదువుకున్న పిల్లలు కూడా ఆటో భవన నిర్మాణ ఉపాధి పనులకు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆ పనుల్లో కూడా పోటీ పెరిగి చేతినిండా పని దొరకక సుదూర ప్రాంతాలకు వలసలు పోతున్నారని ఈ మధ్యకాలంలో ఏలూరు జిల్లాలో పనికి వెళ్లి వస్తున్న కూలీలు పెద్ద ఎత్తున ప్రమాదాల్లో చనిపోతుంటే వారి కుటుంబాలు దిక్కులేని అనాధలుగా మారుతున్నారని వా పోయారు ఇంత దారుణమైన పరిస్థితి పేదలు ఎదుర్కొంటున్న వీరి సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు పేదలకు అన్నం పెడుతున్న ఉపాధి హామీ చట్టానికి బిజెపి ప్రభుత్వం డబ్బులు తగ్గించిందనీ కూటమి ప్రభుత్వం ఉపాధిని వ్యవసాయానికి అనుసంధానం చేసి పేదల పొట్ట కొట్టిందని ప్రజా పంపిణీకి కోత విధించారని వీరి చేతిలో ఉన్న కొంత భూమి లాక్కుని



పెట్టుబడుదారులకు కట్టబెడుతున్నారని చివరకు చనిపోతే పాతి పెట్టటానికి ఆరడుగుల నేల కూడా లేకుండా ఈ ప్రభుత్వాలు చేస్తున్నాయని ఇప్పటికీ రాష్ట్రంలో ఉపాధి హామీ పనిలో పని చేస్తున్న పేదలకు 9 లక్షల జాబు కార్డులు రద్దు చేశారని ఇది ముమ్మాటికి పేదల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగజారుడు తనానికి నిదర్శనం అని దుయ్య బట్టారు నేటికి రాష్ట్రంలో 60 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని వీరిలో ఎక్కువ శాతం మంది కౌవులు రైతులే ఉన్నారని కౌలు చేసే వారంతా వ్యవసాయ కార్మికులు పేద రైతులు గా ఉన్నారని వీరికి ఎటువంటి చట్టాలు లేవని ఉన్న అమలు జరగటం లేదని వ్యవసాయ రంగంలో కూలి పని చేసుకొని జీవిద్దాం అన్న పని దొరకటం లేదని నాట్లు నుంచి నూర్పుడి వరకు యంత్రాలు వచ్చి పేదల పొట్టలు కొట్టాయని తక్షణమే ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పనులు కల్పించి 600 వందల రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఇప్పటికే కూలీలు పని దొరకక ఇబ్బంది పడుతుంటే సంపన్నులు భూస్వాములు కూలీలు పనికి రావటం లేదని దుష్ట ప్రచారం చేయటం సిగ్గుచేటని విమర్శించారు దేశంలో లక్షల కోట్లు ప్రజల డబ్బును ప్రభుత్వాలు పెట్టుబడుదారులకు కార్పొరేట్లకు కట్టబెడుతున్నా మాట్లాడని న్యాయమూర్తులు కూడా సంక్షేమ పథకాలు సబ్సిడీలు వల్ల పేదలు సోమరిపోతులుగా మారుతున్నారని కూలీలు దొరకటం లేదని నిందలు వేయటం బాధాకరమని తక్షణమే ఈ మాట న్యాయమూర్తులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు కాబట్టి మన హక్కుల సాధన కోసం ఉపాధి కూలీలు పేదలంతా ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఏర్పడిందని మన డిమాండ్ల సాధన కోసం మార్చి 12వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు విజయవాడలో ధర్నా చౌక్ వద్ద మహా ధర్నా చేపట్టామని ఈ ధర్నాకి మండలంలోని ప్రతి గ్రామం నుండి పేదలు ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని ఉపాధి హామీ వ్యవసాయ సమస్యలు పరిష్కారం కోసం పేదలంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కరపత్రాలు అవిష్కరణలో సంఘం మండల కార్యదర్శి అందుగుల ప్రభాకర్ రావు మండల కమిటీ సభ్యులు కే సుబ్బారావు బి నాగేశ్వరరావు వ్యవసాయ కార్మికులు నాయకులు బి నాని కే స్టాలిన్ పి సునీల్ తదితరులు పాల్గొని నిర్వహించారు ఇట్లు ఎంజీవరత్నం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు

# వాత్సల్య ఇంజనీరింగ్ విద్యార్థుల ఫ్రెషర్స్ డేసంబరాలు

### వాత్సల్య ఇంజనీరింగ్ ఫ్రెషర్స్ డే అంగరంగ ఘనంగా వేడుకలు

### వాత్సల్య ఫౌండర్ అనంతరాములు చిత్రపటానికి ఘనంగా నివాళులు

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి -యాదాద్రి భువనగిరి జిల్లా వాత్సల్యలో ఇంజనీరింగ్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే సంబరాలు వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగం లో ఫ్రెషర్స్ డే వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఫౌండర్ స్వర్గీయ స్వర్గీయ దరిపల్లి అనంత రాములు గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమైందని ఈ దశలోనే విద్యార్థులు ఉన్నత పౌరులుగా ఎదగాలని అన్నారు. విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను ఎప్పటికప్పుడు వారిలో దాగి ఉన్న ఇన్నోవేషన్ల ను విజయవంతం చేసే దిశగా ఉంటామని అన్నారు. వాత్సల్య కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ మీ లక్ష్యాలను సాధించినప్పుడే జీవితం సార్థకం అవుతుందని ప్రతి విద్యార్థి వారి యొక్క లక్ష్యాలను ఎంచుకొని దానిని నెరవేర్చుకోవాలని తద్వారా ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు.క్యాంపస్ ప్లేస్మెంట్లలో విద్యార్థులందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా మాపై బాధ్యత ఉందని, దాన్ని ఖచ్చితంగా నెరవేరుస్తామని అన్నారు. ప్రతీ సంవత్సరం జాబ్ మేళాలు నిర్వహించి విద్యార్థులకు నూరు శాతం ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. ప్రిన్సిపల్ బివి రెడ్డి మాట్లాడుతూ 100 శాతం మార్కులు సాధించే దిశగా విద్యార్థులను



నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దరమే మా లక్ష్యం అన్నారు. తదనంతరం విద్యార్థులు ట్రెడిషనల్ దుస్తులతో ర్యాంప్ వాక్ నిర్వహించినారు. ఈ కార్యక్రమమునకు వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తో పాటు ప్రిన్సిపల్ బి వి రెడ్డి, అకాడమిక్ ఇన్చార్జ్ గొల్లపల్లి సురేష్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు నరేందర్ రెడ్డి, వెంకటేష్, రామాంజనేయులు, శృతి, నర్మద, కరుణాకర్, ప్రగతి, రేఖ, పరమేశ్వరి, శ్రీధర్ బాబు, సునీల్, భవాని అడ్మినిస్ట్రేటివ్ స్టాప్ గోపాలకృష్ణ, చంద్రశేఖర్, కావ్య, శంకర్, కల్పన, స్వాపిక మరియు విద్యార్థిని విద్యార్థుల ఆటపాటలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు.

# మదర్ డైరీ,విజయ డైరీలు బకాయిపడ్డ

# 85 కోట్ల రూపాయల బిల్లులను వెంటనే పాల రైతులకు చెల్లించాలి

### ఈనెల 11న జిల్లా కలెక్టరేట్ ముందు పాల రైతుల ధర్నా

### - తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.05)

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-పాల రైతులకు మదర్ డైరీ నాలుగు బిల్లులు,విజయ డైరీ రెండు బిల్లులు బకాయి పడ్డ మొత్తం 85 కోట్ల రూపాయలను వెంటనే పాల రైతులకు చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి సంబంధిత యాజమాన్యాలను డిమాండ్ చేశారు.బుధవారం రోజున బీబీనగర్ మండల కేంద్రంలో పాల రైతులతో కలిసి ఈనెల 11న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు సంబంధించినటువంటి కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత రైతులకు పాడి పరిశ్రమ పెద్ద వనరుగా ఉన్నదని అట్లాంటి ఉపాధినిస్తున్న పాడి పరిశ్రమను పాలక ప్రభుత్వాలు క్రమానుగుణంగా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు సంస్థలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం వల్ల ప్రభుత్వ సంస్థలైన విజయ డైరీ,మదర్ డైరీలు నష్టాల్లోకి నెట్టి వేయబడుతున్నాయని అన్నారు.దేశీయ పాలను కాకుండా విదేశీ పాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దిగుమతి చేసుకోవడం వల్ల దేశీయ పాల రైతులు తీవ్రమైనటువంటి నష్టాలకు గురవుతున్నారని అన్నారు.విదేశాల నుండి దిగుమతి చేసుకునే పాల ఉత్పత్తులపై సుంకాలను పెంచి దిగుమతులను అరికట్టాలని అన్నారు.ఉమ్మడి నల్లగొండ,రంగారెడ్డి జిల్లాలకు సంబంధించినటువంటి మదర్ డైరీ సంస్థ అప్పుల్లో కూరుకుపోయిందని అందుకు సంస్థను గట్టెక్కించాలంటే సంస్థ యొక్క ఆస్తులను అమ్మాల్సి వస్తుందని మదర్ డైరీ చైర్మన్ ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు.రోజుకు లక్ష 15 వేల లీటర్ల పాలను సేకరిస్తున్నటువంటి మదర్ డైరీ సంస్థ యాజమాన్యం వ్యాపారం చేయడంలో తీవ్రంగా విఫలం



కావడంవల్లనే సంస్థ నష్టాలకి కారణం అన్నారు.నష్టాల్లో ఉన్న సంస్థని రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్స్ రూపంలో సహకరించాలని కోరారు.సంస్థకు సంబంధించినటువంటి అధికార యంత్రాంగం, సిబ్బంది సంస్థ లాభాల్లోకి వచ్చేందుకు కావలసినటువంటి చర్యలు చేపట్టాలని అన్నారు.విజయ డైరీ ప్రభుత్వ సంస్థ అయినప్పటికీ 15 రోజులకు ఒకసారి ఇవ్వాల్సినటువంటి పాల బిల్లులను ఇవ్వకపోవడం వల్ల రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.రోజుకు మూడు లక్షల 50 వేల లీటర్ల పాలు సేకరించే ఇట్టి సంస్థ,సేకరించిన పాలను విక్రయించే వ్యాపారాన్ని పకడ్బందీగా చేసి సంస్థను మరింత లాభాల్లోకి తీసుకురావాలని అన్నారు.పాల ఉత్పత్తికయ్యే ఖర్చులను,పెరుగుతున్న ఇతర ముడి సరుకుల ధరలను దృష్టిలో పెట్టుకొని పాల రేట్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడ్ శ్రీనివాస్,పాల రైతులు బింగి అచ్చాలు,పిట్టల కుమార్,సల్ల రాజు,ఉప్పలంచి సురేష్,పల్లేటి జగన్,సందెల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ గాయని శ్రీమతి కల్పన ఆత్మహత్యయత్నం

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి 5.2.25కూకట్పల్లి పరిధిలో ప్రముఖ గాయని శ్రీమతి కల్పన ఆత్మహత్యాయత్నం చేసిన విషయం తెలిసి, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు మరియు హోలిస్టిక్ హాస్పిటల్లో సి ఇ ఓ డాక్టర్ సుబ్బారావు తో కలిసి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రీమతి కల్పన ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకోవడం బాధాకరం అని, ఆమె త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అని అలానే ఆమెకు ప్రభుత్వం తరఫున, నా తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తాము అని చెప్పడం జరిగింది, శ్రీమతి కల్పన ప్రస్తుతం వైద్యుల సమాచారం ప్రకారం ఆమె ఆరోగ్య పరిస్థితి కుదుట పడుతుంది అని, రెండు రోజుల్లో ఆమె




మరింతగా కోలుకుంటుంది, ఆమెకు మెరుగైన వైద్యం అందిస్తున్నారు అని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు చెప్పడం జరిగింది.



## పొగాకు రైతుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

జనసముద్రం న్యూస్,మార్చి 5, పోలవరం ప్రతినిధి

జీలుగుమిల్లి మండలం పొగాకు రైతు కొప్పుల ప్రసాద్ పొగాకు బ్యారన్ ఇటీవల దగ్ధమైంది. విషయం తెలుసుకున్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు రైతును బుధవారం పరామర్శించాడు. ప్రమాదం ఎలా జరిగింది, ఎంత నష్టపోయారు అనే విషయాలు రైతును అడిగి తెలుసుకున్నారు. రైతు పొగాకు కాలిపోవడం వల్ల చాలా నష్టపోయాను మాజీ ఎమ్మెల్యేతో వాపోయాడు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల ప్రెసిడెంట్ చందా ప్రసాద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎస్టీ క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

## సమర్పించాలి.... జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్

జనసముద్రం న్యూస్ : మార్చి 5 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

ఎస్టీ క్రీడా పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలకు ఆసక్తి కలిగిన గిరిజన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయినపల్లి, మోడల్ స్పోర్ట్స్ పాఠశాల జాతర్ల, కిన్నెరసాని బాలుర పాఠశాల, ఉట్నూరు బాలుర పాఠశాల, కొత్తగూడెం బాలుర పాఠశాల, ఆసిఫాబాద్ బాలికల పాఠశాల, కాచినపల్లి బాలికల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఆగస్టు 31 2025 నాటికి 90 నుంచి 11 సంవత్సరాల లోపు వయసు ఉండాలని, ఎంపిక జిల్లా స్థాయి కమిటీ ద్వారా దేహ దారుద్య పరీక్షలనంతరం చేయబడుతుందని అన్నారు ఆసక్తి , అర్హత గల గిరిజన బాలబాలికలు తమ దరఖాస్తులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కరీంనగర్ కార్యాలయంలో పని వేళలో సమర్పించాలని, ఇతర వివరాలకు 8686451313 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## కొన్నె కమలమ్మ అకాల మరణం

## చెందిన వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం.

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

భువనగిరి మండలంలోని హన్మపురం గ్రామంలోవాస్తవ్యులు కొన్నే కమలమ్మ గారి అకాల మరణం తెలుసుకొని మన బిఆర్ఎస్ భువనగిరి జిల్లా నాయకులు, సామాజికవేత్త, టిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ వారి కుటుంబ సబ్యులకు 5000 రూపాల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ ఆర్థిక సహాయన్నీ మాజీ వార్డు సభ్యులు నాగపూరి కృష్ణా వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# దమ్మపేట మండలంలో

# పర్యటించిన ఎమ్మెల్యే జారె

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.దమ్మపేట మండలం లో పర్యటించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లి ఏకలవ్యపాఠశాల పార్కలగండి ఆశ్రమ పాఠశాలను సందర్శించి ఇంటర్మీడియట్ పరీక్షలు త్వరలో పదవ తరగతి చివరిపరీక్షలు జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు మనోధైర్యం కల్పించి ప్రత్యేక సలహాలు సూచనలు చేశారు. పట్వారి గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేసి స్టాక్ నిల్వలు తదితర విషయాలను ఆసుపత్రి సిబ్బంది ద్వారా తెలుసుకొని వైద్యులకు తగు సూచనలు ఇచ్చారు అనంతరం లంకాలపల్లి గ్రామంలో పొట్టా కృష్ణయ్య-వీరమ్మ దంపతుల కుమార్తె దుర్గాభవాని వివాహ వేడుకలలో పాల్గొని పెళ్లికుమార్తెను దీవించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.చిల్లగుంపు గ్రామంలో ఉప్పల వెంకట శ్రీనివాసరావు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామశాఖ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాల నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## ఖిల్లా ఘనపురం మండలం ఎంపిడిఓ వెంకటాచారి

వనపర్తి జిల్లా మర్చి 05 (జనసముద్రం ): ఘనపురం మండలం బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపిడిఓ వెంకటాచారి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎంపిడిఓ వెంకటాచారి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరం అని తెలిపారు. ఎవరైనా బాల్య వివాహాలకు పాల్పడితే అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాలలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 సంప్రదించాలని సూచించారు. చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ రాజేష్ కుమార్, బాలల పరిరక్షణ విభాగం నరేష్ ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సేవలల్ మహారాజ్

## జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి 6.2.25

కూకట్ పల్లి పరిధిలో ఫతేనగర్ డివిజన్ ఎల్ బి ఎస్ నగర్ లో సేవాలాల్ మొచ్చి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హాజరై హెూమ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఈ కార్యక్రమంలో మోచి సంఘం పెద్దలు లక్ష్మణ్ స0తోష్ సంజీవ్ జయ ప్రకాష్ గౌస్ డేవిడ్ గౌస్ పాల్గొన్నారు



## జాగృతి స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో

## ఏర్పాటుచేసిన స్పోర్ట్స్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి 5.2.25

కూకట్పల్లి నియోజకవర్గంలో గురువారం నాడు కె . పి . హెచ్.బి డివిజన్ 9 వ ఫేజ్ గ్రౌండ్ లో తెలంగాణ జాగృతి స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్పోర్ట్స్ మీట్ ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు క్రీడల్లో పట్టు సాధించాలని క్రీడా పోటీల ద్వారా పిల్లల్లో పోటీ తత్వం పెరిగి లక్ష్యం వైపు పరిగెడతారు అని అంతేకాకుండా యువత చెడు వ్యసనాలు గురికాకుండా క్రీడలతో తెలిపారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు జూపల్లి సత్య నారాయణ, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి రాజేష్ గోపి నారాయణరాజు సాయి పాల్గొన్నారు



## ప్రజలకు ఎన్నికల సమయంలో

## ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నది ప్రజా పాలన ప్రభుత్వం ఆలోచన

**–టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్**

**ఇండ్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5లక్షలు మంజూరు చేసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన వజ్రెష్ యాదవ్**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.05)

జనసముద్రం న్యూస్ మూడుచింతలపల్లి:–ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్ష రూపాయలు మంజూరు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మహెూతర కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గంలోని మూడు చింతలపల్లి మండల పరిధిలోని కేశవరం గ్రామంలో టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ తో పాటు పలువురు నాయకులతో కలిసి శంకుస్థాపన చేసినారు.ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బండి జగన్నాథం,మూడు చింతలపల్లి మండల్ మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గొన్న హనుమంత్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ అఖిల్ రెడ్డి,ఉద్దమర్రి గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# కన్యాదానం విశిష్టత



వివాహకాండలో కీలక ఘట్టం కన్యాదానం. నిజానికి వివాహమంటేనే కన్యాదానం. కన్యాదానం కూడా ఒక రకమైన దానమే అయినా ఇది విభిన్నమైనది మరియు విశిష్టమైనది. సంతానార్ధం, త్రిధర్మ రక్షణార్ధం కన్యాదానం చేస్తారు. ఒక్కో యుగంలో ఒక్కో ధర్మానికి ప్రాముఖ్యతనిచ్చింది. కృతయుగంలో తపస్సుకు, త్రేతాయుగంలో జ్ఞానానికి, ద్వాపరయుగంలో యజ్ఞాలకి, కలియుగంలో దానానికి విశిష్ట స్థానం కల్పించింది. ఇది స్పష్టంగా పద్మపురాణంలో చెప్పబడి ఉన్నది.మొత్తం 16 రకాల దానాలు చెప్పబడ్డాయి. వాటిలో నాలుగు దానాలు మరింత విసిష్టమైనవి. అవి కన్యాదానం, గోదానం, భూదానం మరియు విద్యాదానం. వీటిని చతుర్విధ దానాలంటారు.భూదానంలో భూమి మీదనో, గోదానంలో గోవు మీదనో గల అన్ని హక్కులనూ దానం పుచ్చుకున్నవారికి ఇచ్చి వేస్తారు. వారు వాటిని అనుభవించవచ్చు. ఇంకొకరికి ఇవ్వవచ్చు. ఏమైనా చేసుకోవచ్చు. కన్యాదానం వాటికి భిన్నమైనది. వధువు యొక్క సర్వబాధ్యతలను మరి ఒకరికి బదిలీ చేయడానికి, కన్యాదాన ఉద్దేశ్యం ఇంత దాకా ఆమె పోషణ, రక్షణ, సంతోషం, ఓదార్పు, ప్రోత్సాహం, అన్నీ తల్లిదండ్రుల బాధ్యతలు. ఇకపై ఆమె భర్తకు, అత్తవారింటికి మార్చబడతాయి. వివాహం అనేది ద్విపాక్షిక ఒప్పందం. దాన్ని దైవసాక్షిగా, అగ్నిసాక్షిగా, మనస్సాక్షిగా అంగీకరించాలి, గౌరవించాలి, అనుసరించాలి. ఇవి వధూవరులకి కాదు, వారి కుటుంబీకులకు వర్తిస్తుంది.కన్యాదానకాండ లక్ష్యం ఒక్కటే. పుట్టింట్లో లభించిన ప్రేమాభిమానాలు, రక్షణ, ప్రోత్సాహకాలూ అత్తింట్లోనూ నిరాటంకంగా లభించాలన్నదే దీని ముఖ్య ఉద్దేశ్యం. ఈ ఘట్టం అత్తవారింట్లో కలిసిపోవడానికి, సర్దుకుపోవడానికి మానసికంగా సంసిద్ధపరుస్తుంది. భరోసా కల్పిస్తుంది. ధైర్యస్థైర్యాలనిస్తుంది. వరుని కాళ్ళు కడిగి కన్యాదాత శచీదేవిని పూజించి కన్యాదానం చేస్తాడు. వధూవరుల మధ్య తెరను సుముహూర్తం వరకు అలానే ఉంచి కన్యాదానం చేస్తూ, నాకు బ్రహ్మలోకం సిద్ధించే నిమిత్తం సువర్ణ సంపన్నురాలైన ఈ కన్యను విష్ణుస్వరూపుడైన నీకు ఇస్తున్నాను. నా పితరులు తరించడానికి ఈ కన్యను దానం చేస్తున్నాను. భగవంతుడు, పంచభూతాలు, సర్వదేవతలు సాక్షులగుదురుగాక. సాధుశీలమైన, అలంకరింపబడిన ఈ కన్యను ధర్మ, కామార్ధ సిద్ధి కలిగే నిమిత్తము మంచి శీలం కలిగిన, బుద్ధిమంతుడవైన నీకు దానం చేస్తున్నాను, అంటూ చతుర్ధీవిభక్తి వేయకుండా కన్యాదాత దానం చేస్తాడు. సాక్షాత్ విష్ణుస్వరూపుడైన అల్లుడి పాదాలు కడిగి కన్యాదానం చేసేటప్పుడు కూడా ఎలా పడితే అలా దానం చేయడు కన్యాదాత. వరుడి దగ్గిర నుండి కొన్ని ప్రమాణాలు అడుగుతాడు. మరి ఇన్ని సంవత్సరాలు అల్లారుముద్దుగా పెంచుకున్న గారాలపట్టిని, తన ఇంటి మహారాణిని, కన్యాదాత అంత సులువుగా వరుడి చేతిలో పెట్టకుండా కొన్ని ప్రమాణాలు అడుగుతాడు.1. నీవు ధర్మమునందు ఈమెను అతిక్రమించకూడదు అని అడిగితే, వరుడు దానికి అంగీకరిస్తాడు. ధర్మమునందు ఈమెను అతిక్రమించనని ప్రమాణం చేస్తాడు.2. అర్ధము నందు నీవు ఈమెను అతిక్రమించకూడదు. నీవు ఇప్పటి వరకు ఎంతైతే సంపాదించావో, ఇక ముందు సంపాదించబోయెదానికి ఈవిడ సర్వాధికారిణి. ఒప్పుకుంటావా? అని అడిగితే దానికి కూడా వరుడు అంగీకారం తెలుపుతాడు.3. నీ మనసులో కామం కలిగితే నీకు మా అమ్మాయే గుర్తుకు రావాలి. నా కూతురి ద్వారానే నీవు సంతానాన్ని పొందాలి. అర్హత ఇంకొకరికి ఇవ్వడానికి వీలులేదు అనగానే, దానికి కూడా వరుడు అంగీకారం తెలుపుతాడు. అప్పుడు ఒక మహాద్భుతమైన కన్యాదాన ఘట్టం జరుగుతుంది. ముందుగా విష్ణుస్వరూపుడిగా ఉన్న వరుడు ఎదురుపడితే, మరి ఆయన ఆతిధ్యం ఇవ్వాలంటే అర్ఘ్యం, పాద్యం ఇవ్వాలి కదా!. దీనికంటే ముందు కన్యాదాత, వరుడు వివాహవేదికకు వచ్చే ముందే ఒక ఆసనం ఏర్పాటు చెయ్యాలి. అది దర్భాసనం అయి ఉండాలి. ఎందుకంటే విష్ణుమూర్తి వచ్చి నీ ఎదురుగా నుంచుంటే ఉచితాసనం వేసి గౌరవించాలి కదా! మరి దర్భాసనాన్ని మించిన ఉచితాసనం ఏముంటుంది కనక. అందుకని కన్యాదాత తప్పక దానిని ఏర్పాటు చేసుకోవాలి.కాళ్ళు కడిగేటప్పుడు కూడా ముందుగా కుడికాలుని ఉంచితే, తనకు కాబోయే మామగారు, అత్తగారు మరచెంబుతో సన్నటి




ధారతో నీటిని పోస్తుంటే, మామగారు బహుజాగ్రత్తగా రెండు చేతులతో ఆ పాదాలను కడుగుతాడు. అలాగే, దాని తరువాత ఎడమ పాదాన్ని ఉంచాలి. ఆ పాదాన్ని కూడా మామగారు అంతే ప్రీతితో కడుగుతాడు. మామగారు, అల్లుడి పాదాలు కడుగుతుంటే చాలా ఆనందంగా, వింతగా Photographer వంక, వంక చూడడం కాదు, వరుడు చెయ్యాల్సింది. తనకంటే వయసులో పెద్దాయన తన కాళ్ళు కడుగుతున్నాడు. తాను చేసుకున్న పుణ్యం అంతా తరిగిపోతుంది. కాబట్టి, ఒక చిన్న శ్లోకం చదువుకోవాలి (మయి, మయి, యశోమాయి) అని. బ్రహ్మగార్ని అడిగితే ఆయన చెబుతాడు. ఈ విషయం వరుడి తండ్రి చెప్పుకోవాలి. కన్యాదాత చెప్పుకోలేడు కదా... బాబూ! నేను నీ కాళ్ళు కడుగుతుంటే నువ్వు అలా మెడ వేళ్ళాడేసి Videographer వంక చూడటం కాదు, ఇది చదువుకో అని చెబితే తనను తాను పొగుడుకున్నట్లు అవుతుంది అని తండ్రి చెప్పుకోవాలి. నీ పుణ్యం ఎగిరిపోతుందిరా...నువ్వు ఇది చదువుకో అని, లేకపోతే బ్రహ్మస్థానంలో కూర్చున్న బ్రహ్మగారు చెప్పాలి. మనకి ఇవేమీ అఖ?ర్లేదు, అల్లరి తప్ప. అలా అల్లుడి కాళ్ళు కడిగిన తరువాత కన్యని సాలంక్రుతకన్యాదానం చేస్తారు. ఏమి పెట్టినా, పెట్టకపోయినా ఆడపిల్లకి సాధ్యమైనంతవరకు కన్యాదానం సమయంలో వడ్డాణము, చెవికి తాటంకాలు, ముక్కుపుడక పెట్టి కన్యాదానం చెయ్యాలి.మరి, అందరి ఆడపిల్లల తండ్రులకి అంత ఆర్థిక పరమైన శక్తి ఉండదు కదా! మన సనాతన ధర్మము, శాస్త్రము ఎంతో ఉత్తమమైనటువంటివి. నీవు ఊరంతా అప్పులు చేసి ఇవన్నీ పెట్టాల్సిందే అని చెప్పదు. మనకి తరుణోపాయం తెలియచేస్తుంది. పైగా, కన్యాదానం అనేది చాలా పెద్ద దానం. అందుకే కదా ఆడపిల్లలు లేనివారు కన్యాదానం చెయ్యాలని ఉవ్విళ్ళూరేది. అందుకే కన్యాదానంకంటే ముందు కన్యాదాత దశదానాలు చెయ్యాలి. మరి అంత శక్తి లేనివారు కన్యాదానం చేసే ముందు వధువు చేతిలో పూర్ణఫలం, కొబ్బరిబోండాం పెడతారు. దానిమీద గుమ్మడిపండు, దానిపైన మంచి గంధపు చెక్క పెట్టి కన్యాదానం చేస్తే, కన్యాదాత దశదానాలు చేసి సాలంక్రుతకన్యాదానం చేసినట్లే. ఈ పూర్ణ ఫలంతో ఉన్న అమ్మాయి చేతిని అబ్బాయి దోసిట్లో పెట్టి సన్నటి నీటి ధారతో ప్రక్కన భార్య పోస్తుండగా కన్యాదాత కన్యాదానం చేస్తాడు. సామాన్యంగా భార్య, భర్తకి ఎడమ చేతి ప్రక్కన కూర్చుంటుంది. కాని, కొన్ని విశేష క్రతువులు చేసేటప్పుడు భార్యాస్థానం మారిపోతుంది. ఆవిడ ఆ సమయంలో కుడివైపుకి వస్తుంది.ఇలా కన్యాదానం జరుగుతుంది. కన్యాదానం జరిగేటప్పుడు బ్రహ్మగారు వరుడిని, వధువుని కొన్ని ప్రమాణాలు చెయ్యమని దానికి అగ్ని, వాయువు, ఇంద్రుడు మొదలైనవారు సాక్షులనుకుని ధర్మేచ, అర్ధేచ, కామేచ, నాతిచరామి అని వారిద్దరిచేతా ప్రమాణాలు చేయిస్తాడు. వారి చేత ఈ మంత్రాలను పలికించాలి. ఇలా ఎంతో మహోన్నతమైన కన్యాదానం జరిగేటప్పుడు పితృదేవతలు కూడా తన కొడుకు లేక మనవడు కడుగుతున్న శ్రీ మహావిష్ణువు యొక్క పాదాలని చూసి వారు పితృదేవతా స్థానంలో ఉండి కన్యాదానం చేస్తున్నవారిని, వధూవరులను ఆశీర్వదిస్తారు. మన వివాహకాండ ఎంతో మహోన్నతమైనది. అంతటి ఉత్తమమైనది కాబట్టే పాశ్చాత్య దేశాలు కూడా మన వివాహ సంస్కృతిని చూసి చేతులెత్తి నమస్కరిస్తున్నాయి. ఈ వివాహ సంస్కృతిని మన సనాతనధర్మం ఎలా చెప్పిందో అలా ఆచరిస్తూ, ఇంతే పదిలంగా ముందు తరాలకు అందించాల్సిన కర్తవ్యం ప్రతి ఒక్కరిపైనా ఉంది. కాబట్టి, మనందరం వీటి గురించి తెలుసుకుంటూ పదిమందికి ఈ విషయములను తెలియచేస్తూ మన సంస్కృతి, సాంప్రదాయాలపట్ల ఆసక్తిని పెంచే దిశతో అందరం పయనిద్దాం.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్

### సొంత ఇంటి కల నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.05)జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్:–తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం,రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొకటి నెరవేర్చుతు,సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ఘనపురం గ్రామ కమిటి అధ్యక్షులు వేముల రాజు గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఘట్కేసర్ మున్సిపల్ ఘనపూర్ గ్రామ పరిధిలోని ఘనపురం, లింగాపురం,ఇందిరా నగర్,పకీర్ టేక్య తండాలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ ఛైర్మెన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ విచ్చేసి ఇండ్ల నిర్మాణ స్థలాలకు శంకుస్థాపన చేయడం జరిగింది.మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీం రేవంతన్న రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల్



యాదవ్,మాజీ సర్పంచ్లు అబ్బసాని యాదగిరి యాదవ్,నానావత్ రూప్ సింగ్ నాయక్,వేముల మమత గౌడ్,బద్దం గోపాల్ రెడ్డి,మాజీ ఎంపిటిసి కందుల కుమార్,గడ్డి అన్నారం మార్కెట్ కమిటి డైరెక్టర్ చిలుకూరి మచ్చేందర్ రెడ్డి,కీసర గుట్ట ఆలయ ధర్మకర్త సామల అమర్,సహకార బ్యాంక్ డైరెక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి,రైతు సమితి మాజీ అధ్యక్షులు కొంతం అంజి రెడ్డి,మాజీ ఉపసర్పంచ్లు వేముల సత్తయ్య గౌడ్,వేముల పరమేష్ గౌడ్,డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్,మాజీ కౌన్సిలర్లు కడుపోల్ల మల్లేష్,కుతాడి రవి,ఘట్కేసర్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ,మున్సిపల్ ఉపాధ్యక్షులు వేముల గోవర్ధన్ గౌడ్,గుర్జకుంట నర్సింహ,కోరుబోతు నాగరాజు ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాయరు విశ్వనాథ్,మెట్టు రమేష్,జవాజీ సత్తయ్య ముదిరాజ్,వేముల శంకర్ గౌడ్, ఫారూక్,రహీం మేడ్చల్ నియోజకవర్గం ఎస్టి సెల్ అధ్యక్షులు నానావత్ సురేష్ నాయక్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ మహిళ కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు బర్ల అనిత,ఘట్కేసర్ మున్సిపల్ మహిళ అధ్యక్షురాలు పైళ్ల లత రెడ్డి,మాజీ వార్డు సభ్యులు రామావత్ రాణి,ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి నానవత్ శివాజీ నాయక్,మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి,నాయకులు కట్కూరి నర్సింగ్ రావు,వేముల రాజు,రాజ రత్నం,పూస రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వేసవిలో తాగు, సాగు నీరు ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**సిపిఐ జిల్లా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.శ్రీరామ్, సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రమేష్**

వనపర్తి జిల్లా మార్చి 5 తెలంగాణ పత్రిక ప్రతినిధి:వనపర్తి జిల్లాలో వేసవిలో తాగు సాగునీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీరామ్, సిపిఐ పట్టణ కార్యదర్శి జి రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం వనపర్తి సిపిఐ ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భీమా కాల్వ కింద రైతులు పంటలను వేసుకున్నారని కాల్వకు నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేతేపల్లి డి 24 భీమా కాల్వకు నీళ్లు రాక పానగల్, వీపనగండ్ల మండలాల్లో పంటలకు, మామిడి తోటలకు నీరు అందటం లేదని, ఏప్రిల్ నెలాఖరు వరకు సాగునీరు పంటలకు అందించాలన్నారు. పానగల్ మండలం బుసిరెడ్డిపల్లి, బొల్లిగట్టు కెఎల్ఐ కాల్వ ద్వారా నీరు వచ్చి కేతేపల్లి, బర్రెంకలయ్య జాలు వద్ద వృధాగా కిందకు పోతుందన్నారు. దాన్ని భీమా కాలువ డి. 24 కు అనుసంధానం చేస్తే పాన్ గల్ వీపనగండ్ల మండల పలు గ్రామాల రైతులకు సాగునీరు అందుతుందన్నారు. అందుకోసం అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాపలు గ్రామాల్లో ఇప్పటికే తాగునీటి ఎద్దడి కూడా మొదలైందని, కేతేపల్లి భగత్ సింగ్ నగర్, గోకర పాయ మిట్ట తదితర ప్రాంతాలకు మిషన్ భగీరథతాగు నీరు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పలు గ్రామాల్లో తాగునీటి సమస్య మొదలైనట్లు చెబుతున్నారని, ముందు జాగ్రత్త చర్యగా బోర్లు, వాటర్ స్కీములు, కాలిపోయిన మోటార్లను బాగు చేయించాలన్నారు. గ్రామాల్లో వేసవి ఉపాధి ఆమె పనులు ప్రారంభించి సుమారు వారం రోజులు అవుతోందన్నారు. ఎండలు తీవ్రంగ ఉన్నందున,ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు తాగునీరు, నీడ, మెడికల్ కిట్లు, ఒ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. పలు ఆర్టీసీ డిపోల నుంచికాలం చెల్లిన ఆర్టీసీ బస్సులను నడుపుతున్నారని, వేసవి ఎండలకు చెడిపోతున్నాయని కొత్త బస్సులు వెయ్యాలన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ




అరకొరగా సంక్షేమ పథకాల అమలు రైతుకు రెండు లక్షల రుణమాఫీ ఇప్పటివరకు అరకొరగానే అమలైందనిసిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ అన్నారు. పూర్తిస్థాయిలో మాఫీ చేయాలన్నారు.సింగిల్ విండొల్లో అప్పు లెక్కలు తప్పులు తడకగా ఉన్నాయని, చాలామందికి మాఫీ కాలేదన్నారు. మాఫీ కోసం అధికారులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. రైతు భరోసా మూడు ఎకరాల వరకు వేసామని ప్రభుత్వం చెబుతున్నా, ఎకరం ఎకరం న్నర భూమి ఉన్న చాలామంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు పడలేదన్నారు. గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత కరెంటు చాలామందికి అందలేదన్నారు.రూ. 500 లకు సిలిండర్ సబ్సిడీ చాలామంది వినియోగదారుల ఖాతాల్లో పడటం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయ కూలీలకురూ. 12000 మంజూరి కాలేదన్నారు. మహిళలకు రూ. 2500, ఆసరా పింఛన్ల పెంపు కోసం అర్హులైన వారు ఎదురుచూస్తున్నారన్నారు. వితంతు వృద్ధాప్య పింఛన్లకు మూడేళ్ల కింద దరఖాస్తులు చేసుకున్న కొత్త పింఛన్లు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. సిపిఐ నాయకులు పెద్ద హనుమంతు, లక్ష్మీనారాయణ, కాకం చిన్న రాముడు తదితరులు పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం06,మార్చి,2025

# వరి ధాన్యం బోనస్ లు వెంటనే చెల్లించాలి

## అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ డిమాండ్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి.05 మహబూబాబాద్ జిల్లాలో వరి ధాన్యం బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని మిర్చి కింటాకు 25వేల కనీస మద్దతు ధర చెల్లించాలని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 15000 రూపాయలు ఉపాధి హామీతో సంబంధం లేకుండా గ్రామీణ ప్రాంతాలతో పాటుగా పట్టణ ప్రాంతాల్లో కూడా వర్తింపజేయాలని భూమిలేని ప్రతి పేదవాడికి ఇవ్వాలని పేదలు సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని రెండు లక్షల రుణాలు మాఫీ తక్షణమే అమలు చేయాలని రైతాంగం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పలు డిమాండ్లతో మహబూబాబాద్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ గారికి సమర్పించడం జరిగింది ధర్నాను ఉద్దేశించిఅఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్న వరంగల్ లో ప్రకటించిన రైతు డిక్లరేషన్ ఎన్నికల హామీని అమలు చేయాలని రాష్ట్ర రైతాంగానికి ఆరు గ్యారెంటీలలో ఒక్కటి కూడా సరిగా అమలు చేయలేదని వరి సన్నధాన్యానికి 500 బోనస్ లు ఇస్తామని నేటికి రైతుల ఎకౌంట్లో జమ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు మిర్చి రైతులకు కనీస మద్దతు ధర లేక సరైన గిట్టుబాటు ధర రాక అప్పుల పాలవుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా మిర్చికి క్వింటా 25 వేల చొప్పున కనీస మద్దతు ధర చెల్లించాలని లేనియెడల ఆందోళన తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు

అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు మండల అధ్యక్ష కార్యదర్శులు దేవి రెడ్డి వెంకట్ రెడ్డి సోమిరెడ్డి జిల్లా నాయకులు జంగిలి సోమనర్సన్న ఎస్కే బాబు వెంకట్ నారాయణ గూడూరు లక్ష్మయ్య సామ రజిత కలకొండఅచ్చులు తదితరులు పాల్గొన్నారు

# మార్చి 11 న ఖమ్మం లో జరుగు రాయల సుభాష్ చంద్రబోస్ (రాయల రవన్న) వర్ధంతి సభను జయప్రదం చేయండి

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి.05

మహాబూబబాద్ జిల్లా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి, అమరుడు కా!!రాయల సుభాష్ చంద్రబోస్ (రాయల రవన్న) 9 వ వర్ధంతి బహిరంగ సభ ను జయప్రదం చేయాలనీ, మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య మాట్లాడుతూ కా!!రాయల సుభాష్ చంద్రబోస్ అతివాదా, మితవాదా, చీలిక వాధులకి వ్యతిరేకం గా దృడంగా పార్టీని ఐక్యంగా నిలబెట్టినా విప్లవఉద్యమ ఆగ్రనాయకుడని, 1969 మే లో బత్తుల వెంకటేశ్వర రావు రవి పేరు తో కొనసాగుతూ ఎన్కౌంటర్ లో అమరుడు అయినాడు అని, అతని పేరు ని రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న గా మార్చుకొని పార్టీ లో కొనసాగినాడు అని,1972 లో చంద్రపుల్ల రెడ్డి నాయకత్వం లో



ప్రతిఘటన పోరాటం లో క్రియశిలకంగా పాల్గొన్నాడని, గోదావరిలోయ గిరిజన రైతంగా పోరాటాలకి నాయకత్వం వహించా డని, సూదీర్ఘ కాలంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కి రాష్ట్ర కార్యదర్శి గా నాయకత్వం వహించాడని, కేంద్ర కమిటి సభ్యుడు గా పని చేసినాడని, రవన్న మరణించిన సంవత్సర%శీ% ని రవన్న స్మారక సభ్యత్వం సంవత్సర.%శీ%, గా పిలుపునిచ్చింది అని రవన్న కేంద్రీకృత ప్రజాస్వామిక సూత్రం ని మాటల్లోను, చేతల్లోను ఆచరించి చూపిన విప్లవ ఆదర్శ నాయకుడని, విప్లవ ఉద్యమం లో చిలికలు నష్టం అని భావించాడు.

సజీవమైన విప్లవ ఉద్యమం లో రాజకీయ భిన్న భిప్రాయాలు సహజం గా ఉంటాయి అని, భిన్న భిప్రాయాలు లేకుండా ఏ పార్టీ సజీవంగా కొనసాగదు అని, దీనికి న్యూడెమోక్రసీ పార్టీ అతీతం కాదు అని, వివిధ వేదికల మీద చర్చించు కోవాలని ఆచరణ లో చూపిన ఆదర్శ విప్లవ నాయకుడు అని,మార్చి 11న ఖమ్మం లో అమరుడు కా!!రాయల రవన్న 9వ వర్ధంతి బహిరంగ సభ ని జయప్రదం చేయాలనీ ప్రజలకి పిలుపునిచ్చారు .

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగన్న అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి దేవేందర్ ప్రగతిల యోజన సంఘం పివైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామ పాపయ్య బట్టు చైతన్య ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్ నాయకులు ఎస్కే బాబు జంగిలి సోమనర్సన్న సోమిరెడ్డి లక్ష్మయ్య వెంకటాద్రి వెంకటరెడ్డి సామ రజిత తెలబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ధ్వజారోహణం

యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్ (మార్చి.05)

భూదాన్ పోచంపల్లి మండలం కనుముకుల గ్రామంలో శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రోజున 'ధ్వజారోహణం' చేశారు.
బ్రహ్మోత్సవాలసందర్భంగాగరుడ ఛాయాదివాసం,
హవనం,బేరిపూజ,దేవతాఆహ్వానం గావించారు.
హెూమం,బలిహరణం కార్యక్రమాలు కోట సత్తిరెడ్డి-అమృతదంపతులచే నిర్వహించబడ్డాయి.శ్రీ మార్కండేశ్వర స్వామి భజన మండలిచే ప్రత్యేకంగా భజన కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కర్తలు కోట



పుష్పలత-మల్లారెడ్డి,ఉత్సవకమిటీ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ రాష్ట్రకార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ కృతజ్ఞతల సభ.

**- రాష్ట్ర నలుమూలల ముదిరాజ్ ఐక్య తో రాష్ట్ర చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ లు ఘనంగా సన్మానం...**
**- కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక అన్ని కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు ఘనత కాంగ్రెస్తోనే సాధ్యం...**

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
ఎమ్మెస్ గార్డెన్ శంషాబాద్ లో నిర్వహించిన సభ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముదిరాజ్ కృతజ్ఞత సభకు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసిన యావత్ ముదిరాజ్ కులాలు బంధువులు పేరుపేరునాస్వాగతంసుస్వాగతం.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నీల ముదిరాజ్ శాసనసభ్యులు శ్రీ వాకిటి శ్రీహరి ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులు జ్ఞానేశ్వర్ముదిరాజ్మాట్లాడుతూ కాంగ్రెస్పార్టీ అధికారంలోకిరాగానేమొట్టమొదటిసారిగాముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అలాగేశ్రీరాహుల్గాంధీతనతోరాష్ట్రంలోమొట్టమొద టిసారిగా కులగన సర్వేను తెలంగాణ రాష్ట్రం పూర్తిచేసి రాష్ట్రంలో అధిక జనాభా ముదిరాజులే అని అధికారికంగా తేల్చిన కాంగ్రెస్ పార్టీ కి మాజీ ఏఐసిసి అధ్యక్షుడుఎంపీ శ్రీ రాహుల్ గాంధీ మల్లికార్జున్ కార్గే గారికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి కులగన సర్వే



సబ్ కమిటీ చైర్మన్ శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి గారికి బీసీ సంక్షేమ శాఖ మంత్రులు పొన్నం ప్రభాకర్ గారికి పిసిసి అధ్యక్షులు గారికి శ్రీ వాకిటి శ్రీహరి ముదిరాజ్ గారికి హృదయపూర్వక ధన్యవాదములు అలాగే మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రిగా సి జగన్నాధ రావు ముదిరాజ్ని నియమించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దక్కుతుంది . గతంలోడాక్టర్వైయస్రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ తరపున ముదిరాజుల చిరకాల కోరిక అయిన బీసీడీ నుండి బీసీఏ మార్చి రిజర్వేషన్ల సమస్య పరిష్కారానికి చేయడానికి జీవో నెంబర్ 15 విడుదల చేసి ప్రయత్నం చేసిన పార్టీ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నే . దురదృష్టశాతం ఆ జీవో హైకోర్టులో కొట్టివేయడం ఆ తర్వాత సుప్రీంకోర్టుకు పోవడం వలన ఆ జీవో అమలుకు నోచుకోలేదు. గౌరవ సుప్రీంకోర్టు ఆ కేసు2022అక్టోబర్లో రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించిన ఎటువంటిచర్యలుతీసుకోకుండామన ముదిరాజులకు తీవ్రష్టం చేసిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత కూడా ముదిరాజుల వైపు చిన్నచూపు చూడకుండా నీలం మధు ముదిరాజ్ గారికి ఎంపీ టికెట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అలాగే కాంగ్రెస్ మాన్ ఫస్ట్ ముదిరాజులను బిసి-డి నుండి బీసీఐకి మారుస్తానని ముదిరాజులకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన ప్రభుత్వం వచ్చిన వెంటనే ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ముదిరాజుల పట్ల తన చిత్తశుద్ధి చూపిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అలాగే మన యొక్క రిజర్వేషన్స్ సమస్య ను తీర్చగలిగే ఒకే ఒక పార్టీ కాంగ్రెస్ పార్టీ అందువల్ల ముదిరాజులందరూ ఐక్యంగా ఉంటే మనకు రావాల్సిన వాటా సాధించుకోవడం కష్టమేమి కాదు అందుకే బుధవారం రోజున కృతజ్ఞత సభ ఏర్పాటుచేసి ముదిరాజ్ బంధువులకు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం హైకోర్టు అడ్వకేట్ వినోద్ ముదిరాజ్రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ జనరల్ సెక్రెటరీ పిట్టల బాలరాజ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్వకేట్ పోతాల చంద్రమోహన్యాదాద్రిజిల్లామహిళా నాయకురాలు ఝాన్సీ పిట్టల ఆనంద్ ఫలపట్టి లింగస్వామి అన్నపు గణేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం నైపుణ్యాలు అనే అంశం పై ఇక ట్రైనర్ గా రియల్టర్ మహమ్మద్ జాకీర్ హుస్సేన్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 5

మహబూబాద్ జిల్లా మహబూబాబాద్ పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి మహమ్మద్ జాకీర్ హుస్సేన్ ఐసిఐ ఫౌండర్ గంపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నడపబడుతున్న ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా గత 25 రోజులుగా ఆన్లైన్లో రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు 25 రోజులు శిక్షణ పొంది మార్చి ఒకటి మరియు రెండవ తేదీల్లో ఖమ్మంలోని మినర్వా హొటల్ ఆఫ్లైన్ శిక్షణ కేంద్రంలో రెండు రోజుల పాటు శిక్షణ పొందారు వ్యక్తిత్వ వికాసం నైపుణ్యాలు, మానసిక సామర్థ్యాలు, ఎమోషనల్ ఇంటెలిజెంట్ వంటి వివిధ సామర్థ్యాలలో శిక్షణ పొంది ట్రైనర్ సర్టిఫికెట్ పొందారు. ఇకనుండి తాను శిక్షకుడిగా ట్రైనర్ గా వివిధ విద్యాసంస్థలలో, ఉద్యోగ కార్యాలయాల్లో శిక్షణ ఇవ్వడానికి అర్హుడు అని ఇంపాక్ట్ రీజియన్ త్రీ ప్రెసిడెంట్ మారోజు రమేష్ తెలియజేశారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

## జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎ.విష్ణువర్ధన్ రావు

వనపర్తి జిల్లా జనసముద్రం న్యూస్ (మార్చి.05)

పెబ్బేరు మండలం కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పెబ్బేరు బాలుర పాఠశాలలో బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠ్యాంశాలు బోధించారు. ఈ సందర్భంగా 34 మంది పిల్లలు వివిధ పాఠ్యాంశాలను బోధించి అల్లరింపజేశారు. కలెక్టర్ గా సానియా, డిఈఓ గా కీర్తన, ఎంఈఓగా కీర్తి కుమార్రెడ్డి, హెచ్ఎంగా అయేషా వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా ముర్తుజావలి, దశరథం, భాను ప్రసాద్, నందిని నవ్య, అశోక్ ,జయ కుమార్, మల్లేష్, చరణ్ కృష్ణ, జనార్ధన్, గాయత్రి తదితర విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలుబోధించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులైన విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయ వృత్తి



ఎంతో ఉన్నతమైనది, విద్యార్థులకు తరగతి గది వారి జీవితంలో ముఖ్యమైనది, తరగతి గది ఎంతో ఉన్నతమైనదని విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య స్నేహ సంబంధం పరిఢవిల్లినప్పుడే పాఠ్యాంశం సఫలీకృతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రంగారెడ్డి, శ్రీవిద్య,



నరసింహ గౌడ్, సుదర్శన్, డి కృష్ణయ్య, ఇంద్రా రావు,అరుణ, నాగమణి, బీసన్న,ప్రసన్నకుమారి, నరసింహ,కురుమయ్య,మౌనిక,మన్నెమ్మ, షర్మీష్టదేవి వాణిశ్రీ,సాయిగీత, వాణీశ్రీ ,జయ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు.

# నాడు ఒక మొక్క నాటుతే నేడు అది వృక్షమై మనకు ఆక్సిజన్ ఇస్తుంది.

## మొక్కల సంరక్షకుడు దైద వెంకన్న....



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 5

మహబూబాబాద్ జిల్లా లో ఖమ్మం వాసవి గార్డెన్ (ఏసి కళ్యాణ మండపము) దాబాల బజార్ లో పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత కడవెండి వేణుగోపాల్.అరుణ కుమారి కుమారుడు చక్రధర్.హాసిక వివాహ రీసెప్షన్ కార్యక్రమంలో నూతన దంపతులను ఆశీర్వదించి మొక్కను అందించిన హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న. ఈ కార్యక్రమనికి వచ్చిన పద్మశ్రీ రామయ్యా దంపతులకు స్వాగతం పలుకుతూ వారికి మొక్కలు అందించిన పర్యావరణ ప్రేమికులు.

ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని వెంకన్న మాట్లాడుతూ ఈ పెళ్లి వేడుకల్లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రకృతి ప్రేమికులు అందరు పాల్గొన్నారు. మా అందరి కోరిక



ఒక్కటే రాబోయే భావితరాల కోసం మొక్కలు నాటుతున్నము. అలాగే ఈ పెళ్లికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కడియం నుంచి తెప్పించిన పూల. పండ్ల మొక్కలు ఒకటి నుంచి మూడు మొక్కలు జ్యూట్ బ్యాగులో పెట్టి వెయ్యి మొక్కలు అందించారు. వేణు గోపాల్ ప్లాస్టిక్ వద్దొద్దని కొన్ని సంవత్సరాలుగా తన వంతు కృషి చేస్తున్నారాని దీనిలోభాగంగానేఈ జ్యూట్ బ్యాగులు ఇచ్చినట్లు అన్నారు. ఈ పెళ్ళిలో వెయ్యి మొక్కలతో స్వాగతం పలికాయి.అలాగే పర్యావరణన్ని రక్షించాలని నేస్ అవర్ కల్పించేందుకు ఒక స్టేజి సాపరేటుగా వేసి.వరి తోరణాలతో.మొక్కజొన్న కాంక్కులతో చేసిన డెకరేషన్ కనువిందు చేశాయి. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రకృతి ప్రేమికులు పాల్గొన్నారు.

# ఎర్ర అక్కలూ దండు కదిలింది

**- మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం...**
**- ప్రగతి శీల మహిళ సంఘం ( పిఓ )పిలుపు..**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్త గూడెం జిల్లా.అశ్వారావుపేట మండలం అశ్వారావుపేట పట్టణంలో అరుణోదయ కళాకారుల బృందంతో ప్రగతిశీల మహిళ సంఘం పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో బారి ర్యాలీ నిర్వహించి సి పి ఐ యంఎల్ - మాస్ లైన్ ప్రజాపంథా కార్యాలయంలో కంగాల వీరమ్మ అధ్యక్షతన సదస్సు జరిగింది.

ఈ సదస్సును ఉద్దేశించి మాట్లాడుతున్న పి ఓ డబ్ల్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రాలు కేచ్చుల కల్పన పి ఓ డబ్ల్యు మండల కార్యదర్శి రాలు కంగాల భూలక్ష్మి పి ఓ డబ్ల్యు భద్రాద్రి కొత్త గూడెం జిల్లా నాయకురాలు గోకినెపల్లి గంగ సి పి ఐ యంఎల్ - మాస్ లైన్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్ లు మాట్లాడుతూ మార్చి 8 న కొత్త గూడెంలో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతూ...

స్త్రీ పురుష సమానత్వ హక్కులు కల్పించాలని పరువు



హత్యలను అరికట్టాలని మాట్లాడుతూ....

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న మహిళ వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడాలని అన్నారు.

రోజు రోజుకు మహిళల పైన దాడులు దేశవ్యాప్తంగా తీవ్రతరం అవుతున్నాయి. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన అప్పటినుండి అనేక మణిపూర్ లాంటి ఘటనలను సృష్టించింది. పరువు హత్యల పేరుతోటి ఎక్కడబడితే అక్కడ విచ్చలవిడిగా మహిళలను , పురుషులను చంపుతున్నారు.

స్త్రీ పురుష సమానత్వం నేటికీ సాధించలేక పోతున్నాం. అని రంగాలలో మహిళలు రాణిస్తున్న వివక్ష మాత్రం కొనసాగుతునే ఉంది. వీటికి వ్యతిరేకంగా మహిళ లోకం పెద్ద ఎత్తున ఉద్యమించవలసిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడిచిపోయింది. అని గొప్పలు చెప్పుకొంటున్న మహిళల పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడ లాగానే ఉంది. 13 నిమిషాలకు ఒక మహిళ మారణ వార్త వినే పరిస్థితి దేశంలో ఉంది. అందుకే అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ,పురుష సమానత్వంకై , మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసేంతవరకు మహిళలంతా కలిసి కట్టుగా పోరాడాలని పిలుపునిస్తూ... వారు మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు మండల నాయకురాలు కొమరం చిన్న లక్ష్మి పూసం శారద కంగాల సైదమ్మ కుంజా లక్ష్మి బాడిస భూదేవి కొమరం సింగమ్మ మడివి వెంకటలక్ష్మి పిట్ట వెంకమ్మ మడివి లక్ష్మి కోడిమ్మి పార్వతి సున్నం కాంతమ్మ కొమరం సావిత్రి కేరం లక్ష్మి మడకం కృష్ణవేణి మడకం వెంకటలక్ష్మి కారం నీలిమ కుంజా మంగ పూనెం దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్,(మార్చి.05)

భూదాన్ పోచంపల్లి మండలం ముక్తాపురం గ్రామం ఎస్ఆర్ఎం ఫంక్షన్ హాల్ లో నోముల ఉపేందర్ నాయనమ్మ దశదినకర్మలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి.వారితోపాటు మాజీ ఎంపిపి మదుగుల ప్రభాకర్ రెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్,పిఏసిఎస్అధ్యక్షులుభూపాల్ రెడ్డి,నర్సింహ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకై ఉద్యమం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ (మార్చి.05)

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో 2025 మార్చి 9న ఖమ్మం జిల్లా కేంద్రంలోని సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆఫీస్లో కామ్రేడ్ రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ తొమ్మిదో వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ముద్రించిన గోడ పత్రికలను బయ్యారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం ముందు ఆవిష్కరించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమము దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కామ్రేడ్ జగ్గన్నమండల కార్యదర్శి బిల్ల కంటి సూర్యం మాట్లాడుతూ మితవాద అతివాదాలకు వ్యతిరేకంగా ప్రజాపంథాకై పోరు నడిపిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న తొమ్మిదవ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శిగా రెండున్నర దశాబ్దాల కాలం పాటు నాయకత్వం వహించి పార్టీ అభివృద్ధికి తీవ్ర కృషి కొనసాగించాడు అని అన్నారు. ఆనాడు ఉద్యమ అవసరాలకు అనుగుణంగా ఖమ్మం వరంగల్, పశ్చిమగోదావరి జిల్లాలోని ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్ద కాలం పాటు నాయకత్వం వహించి పార్టీ అభివృద్ధికి తీవ్ర కృషి కొనసాగించాడని పార్టీ తనకు అప్పగించిన ఏజెన్సీ దళాల రక్షణకు వాటి నిలబెట్టుకొనుటకు శత్రువు దాడులను ఎదుర్కొని ఉద్యమాన్ని నిలబెట్టుటకు జీవితకాలం కృషి చేశాడని అన్నారు అలాగే మైదాన ప్రాంత ఉద్యమ నిర్మాణానికి తీవ్ర కృషిని కొనసాగించాడని అన్నారు 1969 లో కామ్రేడ్ రవి అన్న డిగ్రీ చదువులు వదిలేసి కామ్రేడ్ భక్తుల వెంకటేశ్వరరావు తో పనిచేస్తూ ఆ తరువాత 1970 ,72 ప్రాంతం నాటికి రహస్య జీవితంలో లోకి వెళ్లి 50 సంవత్సరాల పాటు రహస్య జీవితం గడుపుతూ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో 2016 మార్చి 9న బ్రెయిన్ స్ట్రోక్ గురై అమరుడయాడని అన్నారు , కామ్రేడ్ రవి అన్న చూపిన విప్లవ బాటలోనే ఆయన చూపిన మార్గంలోనే విప్లవోద్యమ నిర్మాణానికిఅందరూకృషి చేయాలని పిలుపునిచ్చారు ఈనెల 9న ఖమ్మంలో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ తొమ్మిదవ వర్ధంతి సభను ప్రజలు ప్రజాస్వామిక వాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు కామ్రేడ్ ఉమా గాని సత్యం జక్కుల యాకయ్య బయ్యారం టౌన్ కమిటీ నాయకులు బత్తుల ధనంజయ గుర్రం పూర్ణ ,జల్లి వెంకన్న గండు బుట్టయ్య భక్తుల కృష్ణ నాగయ్య మేకపోతుల శ్రీను ,ఎస్ కే జానీ, జర్రిపోతుల, బుచ్చయ్య ,ప్రభాకర్ రెడ్డి ,రవి ,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ మూడో యూనిట్ ఏర్పాట్లు పూర్తి చేయాలి: సింగరేణి డైరెక్టర్ డి, సత్యనారాయణ రావు:



జనసముద్రం న్యూస్ జైపూర్ మార్చి 5:

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి, సత్యనారాయణ రావు బుధవారం రోజున సందర్శించారు, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో నూతనంగా మూడో యూనిట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని దానికి సంబంధించిన స్థల పరిశీలన అలాగే పైలాన్ నిర్మించే స్థలాన్ని గుర్తించాలని, రాబోయే కొద్ది రోజుల్లో ఈ సందర్భంలోనైనా మూడో యూనిట్ పనులు ప్రారంభం కావచ్చునని కాబట్టి జైపూర్ పవర్ ప్లాంట్ సింగరేణి అధికారులు అన్ని రకాలుగా సంసిద్ధంగాఉండాలని,మూడోయూనిట్ప్రారంభానికి వచ్చే అతిధులకు లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేయాలని, పవర్ ప్లాంట్ బాయిలర్ ఏరియాను పరిశీలించి విద్యుత్ ఉత్పత్తి ఉత్పాదకత ను పర్యవేక్షించి, పవర్ ప్లాంట్ లో ఎటువంటి సమస్యలు లేకుండా నిరంతరం పనిచేసే విధంగా చూడాలని విభాగాధిపతులను అధికారులను ఆదేశించారు, వచ్చేది ఎండాకాలం కాబట్టి డిమాండ్ కు సరిపడా ఉత్పత్తి చేయాలని ప్రస్తుతం ప్లాంట్ పనితీరు ఆశాజనకంగా ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఇంచార్జ్ ఈడి కే శ్రీనివాసులు, చీఫ్ ఆఫ్ (ఓ అండ్ ఎం) జే ఎన్ సింగ్, ఏజీఎం (సివిల్) కె ఎస్ ఎన్ ప్రసాద్, డీజీఎం (ఆపరేషన్) ఎం వి వేణుగోపాల్ రావు, సి ఎం ఓ ఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్, మేనేజర్ ఫారెస్ట్ చంద్రమణి పాల్గొన్నారు

# డంపింగ్ యార్డ్ రద్దు కొరకు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం



జనసముద్రం న్యూస్,మార్చి 5:
(కరీంనగర్ ప్రతినిధి):

హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ గారికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది.

ఇట్టిడంపింగ్యార్డ్నుహుజరాబాద్లో నెలకొల్పుటకు ఏర్పాటు చేయుట గుర్చి ప్రభుత్వం ప్రతిపాదనలు పంపినారని తెలిసినది కావున ఇట్టి ప్రతిపాదనలను ప్రజాసంఘాలనాయకులుతీవ్రంగావ్యతిరేకిస్తున్నారు. ఇట్టి డంపింగ్ యార్డ్ హుజురాబాద్ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేస్తే హుజురాబాద్ పరిసర ప్రజలు హుజురాబాద్ పట్టణ ప్రజలు అస్తమా పేషెంట్లుగా మారి క్యాన్సర్ పేషెంట్లుగా మారి ఇబ్బందులకు గురి అవుతారని తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు కావున ఇట్టి డంపింగ్ యార్డ్ ను విరమించుకోవాలని కమిషనర్ గారికి విన్నవించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బీసీ కులగనన మండల కన్వీనర్ మార్త రవీందర్ వేల్పుల ప్రభాకర్ ప్రజా సంఘాల నాయకులు పర్యావరణ కమిటీ అధ్యక్షులు.ఖాళీ దూసేన్ అంబేద్కర్ జయంతికమిటీ అధ్యక్షులు. ఉప్పు శ్రీనివాస్ పూలే జయంతి కమిటీ అధ్యక్షులు. గడిపే రాజు స్వేరో నెట్వర్క్ రాష్ట్ర కన్వీనర్ కొలిపాక సమ్మయ్య ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు మీడియా కన్వీనర్ తులసి లక్ష్మణమూర్తి పెండ్యాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వంట షెడ్డు,ప్రహరీ గోడ నిర్మాణానికి విరాళం అందజేత



యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్ (మార్చి.06)

బీబీనగర్ మండలం కొండమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి పదవ తరగతి 2001 బ్యాచ్ కి చెందిన అల్లాదుర్గం మహేష్ జర్మనీకి చెందిన ఎం ఎన్ సి వాయి టర్బో కంపెనీలో హెచ్ఆర్ మేనేజర్ గా పనిచేస్తున్నారు. ఇట్టి కంపెనీ సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మరియు ఇంద్రజ కంపెనీ సెక్రటరీ జన్మ ఫౌండేషన్ ద్వారా కొండమడుగులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంట షెడ్డు నిర్మాణానికి మరియు ప్రహరీ గోడ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇప్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా వంట షెడ్డు నిర్మాణానికై శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు,హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి,ఏపిపిసి చైర్మన్ ఎరుకలి నవ్య,మాజీ జెడ్పిటిసి భాషబోయిన పెంటయ్య,మాజీ సింగిల్ విండో చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి,గ్రామపంచాయతీఈవోఅలివేలు,దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజ్,మాజీ స్కూల్ చైర్మన్ రాజ మల్లేష్,పంజాల శ్రీనివాస్,కొండల్,దేశం శ్రీనివాస్,కడెంపాండురంగం,భాస్కర్,శ్రీనాథ్,బాలరాజ్,గణేష్,ఉపాధ్యాయునిఉపాధ్యాయురాలుతదితరులు పాల్గొన్నారు.

# స.హ. చట్టం దరఖాస్తుకు ఇచ్చే సమాచారంలో నిర్లక్ష్యమా ? ప్రతి పేజీ పై సెక్షన్ 2(జె) ధ్రువీకరణ ఎక్కడ?

**- జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం పెద్దపల్లి ప్రజా సమాచార అధికారి పద్మావతి కి తెలుగు చదవడం రాదా?**

జనసముద్రం న్యూస్ : మార్చి.06( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ తేదీ:6 ఫిబ్రవరి 2025 గురువారం రోజు గ్రామపంచాయతీ కార్యాలయం రాఘవపూర్ లో జరిగిన విచారణకు సంబంధించి వివరాలను కోరుతూ సమాచార హక్కు చట్టం 2005 ద్వారా దరఖాస్తును పెద్దపల్లి జిల్లా పంచాయతీ కార్యాలయంలో ఇచ్చారు. కానీ ప్రజా సమాచార అధికారి ( సీనియర్ అసిస్టెంట్ ) పద్మావతి బొబ్బిలి సత్యనారాయణ కోరిన విధంగా ఆర్టిఐ దరఖాస్తు సమాచారాన్ని దరఖాస్తులోని ఆర్టిఐ సెక్షన్ 2 ( జె ) ( ii ) ప్రకారం ప్రతి పేజీని అధికారి స్టాంపు లేదా కార్యాలయం స్టాంపు వేసి సంతకం చేసి ధ్రువీకరించలేదని బొబ్బిలి సత్యనారాయణ తాను చేసిన ఆర్టిఐ దరఖాస్తులో స్పష్టంగా వ్రాశాదని అయినా కూడా సమాచారాన్ని ప్రతి పేజీని ప్రజా సమాచార అధికారి ధ్రువీకరించకుండా పంపించారు.

సమాచార హక్కు చట్టం పై ప్రజా సమాచార అధికారి పద్మావతికి అవగాహన లేదా ? ఆర్టిఐ దరఖాస్తును పూర్తిగా చదువలేదా? అసలు తెలుగు చదవడం రాదా? అనేలా ప్రజా సమాచార అధికారి సమాచారాన్ని పంపించారని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# నివేదిత జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కురవి మండల ప్రధాన కార్యదర్శి ఆవిర మోహన్ రావు .





జనసముద్రం న్యూస్ (డోర్నకల్ డివిజన్)

మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని మోదుగుల గూడెం గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్ చెన్నూరు వెంకన్న కూతురు నివేదిత జన్మదిన సందర్భంగా పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కురవి మండల ప్రధాన కార్యదర్శి ఆవిరి మోహన్రావు మాట్లాడుతూ నివేదిత ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటూ దీవించారు. ఈ జన్మదిన కార్యక్రమంలో కురవి టౌన్ ఉపాధ్యక్షుడు బాదే వీరభద్రం, కురవి మండల యూత్ ఉపాధ్యక్షులు కొర్ని అనిల్ చింతపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు జెర్రిపోతుల మహేష్, లింగన్న తదితరులు పాల్గొన్నారు

# కైసర్ నగర్" లో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి 5.2.25

125 - గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ నందు 22 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.

ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.. గత 11 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మరిన్ని నిధులు వెచ్చించి అభివృద్ధి పరుస్తామని తెలియజేశారు.అంతకముందుస్థానికంగాగలహనుమాన్దేవాలయంనందుస్వామివారినిదర్శించుకున్నారు.

అనంతరం గాజుల రామారం పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా కి ఎమ్మెల్యే శాలువా కప్పి ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, సమ్మయ్య యాదవ్, చిన్న చౌదరి, బోయిని మహేష్, ఇమ్రాన్ బేగ్, హమీద్, మసూద్, ఆతీఫ్, సాయిబాబా, అజయ్, నయీం, శివ నాయక్, ఆసిఫ్, ప్రసాద్, సౌండ్ శేఖర్, చంద్రశేఖర్ గౌడ్, సాయి చంద్, మహిళా నాయకురాలు మామి, కైసర్ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

## అభివృద్ధి పనులు నిర్వహణ పనుల కారణముగా విద్యుత్కు అంతరాయం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
జనసముద్రం న్యూస్ (మార్చి.05)

నారపల్లి ఏఈ వి.ప్రదీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారంఅభివృద్ధి పనులు నిర్వహణ పనుల కారణంగా 06.03.2025 న 33/11 కెవి పర్వతాపూర్ సబ్ స్టేషన్ యొక్క 11 కెవి శ్రీ ప్రియా ఫీడర్లో మధ్యాహ్నం 2:00 నుండి మధ్యాహ్నం 3:00 వరకు.కప్పబడిన ప్రాంతాలు: దివ్య నగర్ ఫేజ్ 1 & 6,సుప్రభత్ టౌన్ షిప్,ఎంబిఆర్ నగర్,సైప్రియా కాలనీ 33/11 కెవి నారపల్లి సబ్ స్టేషన్ యొక్క 11 కెవి ఎపి మాంసం ఫీడర్లో మధ్యాహ్నం 02:00 నుండి 03:00 వరకు.కప్పబడిన

**ప్రాంతాలు:**మహాలక్ష్మిపురం,సప్తగిరి కాలనీ,సురేందర్ రెడ్డి కాలనీ,బాబానగర్,గణేష్నగర్ మరియు నారపల్లి.33/11 కెవి నారపల్లి సబ్ స్టేషన్ యొక్క 11 కెవి ఇండస్ట్రియల్ ఫీడర్లోమధ్యాహ్నం03:30నుండి04:30వరకు.

చేప్పబడిన

**ప్రాంతాలు:**వెంకటద్రిటౌన్షిప్,చౌదరిగుడావిజయపురికాలనీ ,శివాజీనగర్,ఓయూ కాలనీ ప్రజలు సహకరించగలరు.

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



జనసముద్రం న్యూస్ (మార్చి.05) : డిండి :

నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో బుధవారం పోలీస్వారి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రాజు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతా నుండి నగదు ఖాళీ చేయడం, మరియుఫేస్బుక్ఇంస్టాగ్రామ్ఖాతా దుర్వినియోగం,న్యూడ్ కాల్స్ పట్ల అవగాహన కల్పించారు.ఎవరైనా మోసానికి గురట్లయితే 1930 నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీలత, బిచ్చయ్య,రమా,సుశీల,రామారావు,వెంకటేష్,చెన్నయ్య,రవి,జ్యోతి,సందీప్,రమేష్,,కానిస్టేబుల్స్వెంకటేష్,వీరస్వామి ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ టౌన్ కమిటీ ఎన్నిక శేషం కిరణ్ కుమార్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మార్చి.05

మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులుగా బెతొలు గ్రామానికి చెందిన శేషం కిరణ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,అనంతరం కిరణ్ కుమార్ మాట్లాడుతూ గౌ, మంద కృష్ణ మాదిగ మాదిగ జాతి కోసం దండోరా ఉద్యమాన్ని ప్రారంభించి 30 సంవత్సరాలు కావస్తోంది,ఎస్సీ వర్గీకరణ కోసం అనేక పోరాటాలు చేసి తుది దశకు చేరుకుంది, నన్ను నమ్మి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించి,మంద కృష్ణ మాదిగ స్థాపించిన దండోరా ఉద్యమంలో అవకాశం కల్పించిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ కి,నా ఎన్నికకు సహకరించిన నాయకులు, నాయకురాళ్ళకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను,

# పదవి విరమణ పొందిన అధికారికి సన్మానం



జనసముద్రం న్యూస్ జైపూర్ మార్చి6:

సింగరేణి సంస్థలో పని చేసి పదవి విరమణ పొందిన జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (అడిషనల్ జనరల్ మేనేజర్ ఫైనాన్స్) టి, సుధాకర్ ను(సి ఎం ఓ ఏ ఐ) తరఫున మంగళవారం రోజున ఘనంగా సన్మానించారు, సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన (ఈ & ఏం) డి, సత్యనారాయణ రావు మాట్లాడుతూ టి సుధాకర్ సింగరేణి సంస్థలో 36 సంవత్సరాలు పని చేసి సింగరేణి సంస్థ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, సింగరేణిలో వారు పనిచేసిన అన్ని ప్రదేశాలలో అన్ని విభాగాలతో చక్కటి స్నేహ సంబంధాలను కొనసాగించారని, పదవి విరమణ పొందిన అనంతరం వారి శేష జీవితం కూడా చక్కగా ఆనందదాయకంగా ఉండాలని కోరుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఇంచార్జ్ (ఈడి) కే శ్రీనివాసులు, చీఫ్ ఆఫ్ (ఓ అండ్ ఎం) జె ఎన్ సింగ్, సి ఎం ఓ ఏ ఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్, బ్రాంచ్ సెక్రెటరీ సంతోష్ కుమార్, ఏజీఎం (సివిల్) కె ఎస్ ఎన్ ప్రసాద్, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, (ఈ అండ్ ఎం) మదన్మోహన్, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారం పాల్గొన్నారు

# విద్యార్థులకు,తల్లిదండ్రులకు సలహా సూచనలు చేసిన ట్రాఫిక్ పోలీసులు



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా,జనసముద్రం న్యూస్ (మార్చి.06)

యమనంపేట చౌరస్తాలో ఘట్కేసర్ ట్రాఫిక్ పోలీస్ వారు ఇంటర్మీడియట్ బోర్డ్ ఎగ్జామ్స్ దృశ్య ఎగ్జామ్ సెంటర్ కి సమయానికి చేరుకోవాలని,విద్యార్థులకు మరియు వారి తల్లి తండ్రులకు కొన్ని సలహా సూచనలు చేశారు.పిల్లలకు లైసెన్స్ లేకుండా బండ్లు ఇవ్వరాదని హెల్మెట్ తప్పకుండా ధరించాలని మరియు విద్యార్థులు త్రిబుల్ రైడింగ్ చేయకూడదని వారికి సలహా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ ట్రాఫిక్ ఎస్ హెచ్ ఓ వై.రవీందర్,ఎస్సై మల్లయ్య,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మరియు కానిస్టేబుల్ సయ్యద్ ఇబ్రహీం,పాండు పాల్గొన్నారు.